నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
శుక్రవారం | 20 డిసెంబర్ 2024 | www.navatelangana.com

కలెక్టర్ హనుమంతరావును కలిసిన గజ్వేల్ నేతలు

నవతెలంగాణ-గజ్వేల్



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్గా ఇటీవల బాధ్యతలు తీసుకున్న హనుమంతరావును గురువారం గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడిపల్లి భాస్కర్ నేతృత్వంలో ఆయనను కలిసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ అభివృద్ధిపై కలెక్టర్ హనుమంతరావు ఆర తీసినట్లు భాస్కర్ తెలిపారు. గతంలో గజ్వేల్ అభివృద్ధి సంస్థ గడ అధికారిగా హనుమంతరావు పనిచేయడంతో స్థానికులకు సుపరిచితులు కావడంతోనే ఆయనను కలిసి వస్తున్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మాజీ సింగిల్ విండో చైర్మెన్ వెంకట నరసింహారెడ్డి, మున్సిపల్ మాజీ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు సుభాష్ చంద్రబోస్ తదితరులున్నారు.

రైతులకు ఎస్‌బీఐ అధికారుల సన్మానం

నవతెలంగాణ-దుబ్బాక



పంట రుణాలను సకాలంలో చెల్లించిన ముగ్గురు ఉత్తమ రైతులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దుబ్బాక శాఖ అధికారులు గురువారం సన్మానించారు. బ్యాంకు మేనేజర్ సందీప్ ఆధ్వర్యంలో దుబ్బాక మండల పరిధిలోని హబ్సీపూర్ గ్రామానికి చెందిన రైతులు జోగు నర్సయ్య, నాగరాజు రెడ్డి, మహిపాల్ రెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు సకాలంలో బ్యాంకు రుణాలను చెల్లించి మరిన్ని సేవలు పొందాలని సూచించారు. రైతులకు ఎస్‌బీఐ అందిస్తున్న స్కీంల పట్ల రైతులకు అవగాహన కల్పించారు. మాజీ వైస్ ఎంపీపీ ఆస్క రవి, బ్యాంకు సిబ్బంది, పలువురు గ్రామస్తులున్నారు.



బెజ్జంకి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన ఏసీపీ

-రికార్డుల పరిశీలన

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఏసీపీ మధు సీఐ శ్రీనుతో కలిసి గురువారం ఆకస్మికంగా సందర్శించి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. రికార్డుల తనిఖీ చేసి కేసుల దర్యాప్తు వివరాలను ఏసీపీ అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటుచేసి అసాంఘిక కార్యకలాపాల నివారణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఏసీపీ సూచించారు. ఎస్ఐ క్రిష్టారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం చెస్ పోటీలు ప్రారంభం



-మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

నవతెలంగాణ-గజ్వేల్

జిల్లా స్థాయి సీఎం చెస్ టోర్నమెంట్‌ను గజ్వేల్ చెస్ క్లబ్ , సౌజన్యంతో గజ్వేల్‌లోని ఐఓసీసీ బ్లాక్‌లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్‌లు ప్రారంభించారు. అలాగే పోటీలను నిర్వహించిన అనంతరం సాయంత్రం ఆర్డిఓ చంద్రకళ బహుమతులను విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ చెస్ పోటీలో పాల్గొంటున్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు అనంతరం చెస్ పోటీల్లో పాల్గొని విజయం సాధించిన బాయ్స్ ప్రథమ స్థానం సుశాంత్ , ద్వితీయ బహుమతి చిద్విలాస్, గర్ల్స్ ప్రథమ స్థానం వర్షిక, ద్వితీయ స్థానం మాధవి, విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ చెస్ అసోసియేషన్ సిద్దిపేట ఇంచార్జ్ ఏలియాస్ రావు, పీడీస్, నగేష్, భవిత, రేఖ, నాయకులు నక్క రాములు గౌడ్, అజ్గర్, బాలు, విద్యార్థినిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రామ, శివ లిఖిత కర పత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ-గజ్వేల్

శివ కేశవులకు బేధం లేదని శృంగేరి పీఠం సంస్థ వారు చేపట్టిన రామ, శివ కోట్లాది లిఖిత మహాయజ్ఞం ఖరపత్రాలను శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి చేతులమీదులో ఆవిష్కరణ చేశారు. కర పత్రాలలో రామ, శివ నామాలు లిఖించి అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక సేవలకు గుర్తించి శృంగేరి పీఠం వారు చేపట్టిన రామ, శివ లిఖిత మహాయజ్ఞంలో పాల్గొనే అవకాశాన్ని కల్పించడం చాలా గొప్ప విషయం అన్నారు. మున్సిపల్ చైర్మెన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్ బాబు, కృష్ణాలయం అధ్యక్షులు యెలగందుల రాంచెంద్రం, దుబాకుంట మైత్రాములు నంగునూరి సత్యనారాయణ, కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవేందర్ పాల్గొన్నారు.

నాచారం లక్ష్మి నరసింహస్వామి హుండీ లెక్కింపు

నవతెలంగాణ-వర్గల్



మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నాచారం లక్ష్మీనర సింహస్వామిని వారి హుండీ లెక్కింపు ను గురువారం మెదక్ జిల్లా సహాయక కమిషనర్ చంద్రశేఖర్ పర్యవేక్షణలో నిర్వహించారు. 87 రోజులకు గాను మొత్తం రూ.16,84,547లు ఆదాయం వచ్చింది. ఈ లెక్కింపులో ఆలయ కార్యనివాహకురాలు అన్నపూర్ణ, ఆలయ సిబ్బంది సుధాకర్, నరేందర్, పాండు, నర్సింలు, భ్రమరాంబ సేవసమితి సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శంకరాచారికి ఓయూ జేఏసీ అభినందనలు



నవతెలంగాణ-బెజ్జంకి

'నా గమ్యం ఐఏఎస్' పుస్తకాన్ని రచించి ఉచితంగా పంపిణీ చేసిన చరణ్ ఐఏఎస్ అకాడమీ నిర్వాహకుడు నారోజు శంకరా చారిని గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఓయూ జేఏసీ మిత్ర బృందం పాల్వాయి నగేష్, ఎడపల్లి హరీష్, కిషన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

నవతెలంగాణ-తొగుట



అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని మాల మహానాడు మండల అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్ అన్నారు. గురువారం ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న మండల మాల మహానాడు నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే అని మండిపడ్డారు. వర్గీకరణ పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. అరెస్ట్ చేసిన వారిలో జిల్లా నాయకులు మంగ నరసింహులు, రవి తదతరులు ఉన్నారు.



అమిత్‌షా రాజీనామా చేయాలి

నవతెలంగాణ-మిరుదొడ్డి: బీఆర్.అంబేద్కర్‌ను అవమానపరిచిన కేంద్ర హెంం మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ మారు మారు అంబేద్కర్ పేరు ఎత్తడం ఫ్యాషన్ అయిందని ఆయన చెప్పడం నిలిమాలిన చర్య అన్నారు. తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయా లన్నారు. అంబేద్కర్ సమానత్వ సిద్ధాంతం మను వాదులు జీర్ణించుకోవడం లేద న్నారు. వాఖ్యలను ప్రగతిశీల శక్తులు, ప్రజాస్వామ్య వాదులు ఖండించాలన్నారు.అమిత్‌షా దిష్టి బొమ్మలను దగ్ధం చేసి నిరసన చేపట్టాలన్నారు.

రోబోటిక్ గాలాను సందర్శించిన సిద్దిపేట జడ్జి

నవతెలంగాణ-సిద్ధిపేట

పట్టణంలోని మెరీడియన్ పాఠశాలలో ఏర్పాటుచేసిన రోబోటిక్ గాలాను సిద్దిపేట జడ్జి స్వాతి రెడ్డి సందర్శించారు. ఇందులో భాగంగా విద్యార్థులు చేసిన అడ్వాన్స్డ్ ప్రోగ్రామ్స్‌కు సంబంధించిన ఎగ్జిబిట్లు, సీరియస్ సర్క్యూట్స్, టాకింగ్ రోబో, మినీ రోబోటిక్ కార్, హ్యూమనాయిడ్ రోబో, ప్లానిటోరియం,విద్యార్థులు తయారు చేసిన వస్తువులు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపల్ రాజేందర్ రెడ్డి, డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి, రాజా వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నంగునూరులో లఘు చిత్రం సినిమా షూటింగ్

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు గ్రామానికి చెందిన రహీం పాషా నిర్మాణ దర్శకత్వంలో ఆటో కార్మికుల జీవన విధానంపై లఘు చిత్రం నిర్మిస్తున్నారు. కాగా మండల కేంద్రంలో సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి సినిమా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మిక విభాగం అధ్యక్షుడు గోనపల్లి సిద్దేశ్వర గౌడ్, నంగునూరు ఆటో యూనియన్ సభ్యులు, చిత్ర యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు అందని ప్రోత్సాహకం

వ్యవసాయం తర్వాత జీవనాధారంగా ఉన్న పాల ఉత్పత్తిపై లక్షలాది మంది రైతులు ఆధారపడి జీవిస్తున్నారు. అనేక మంది నిరుద్యోగులు సైతం డైయిరీ ఫామ్స్ ద్వారా ఉపాధి పొందుతున్నారు. పాల ఉత్పత్తి లాటసాటిగా ఉండేందుకు ప్రభుత్వం పలు రకాలుగా ప్రోత్సహకాలు అందించాలి. ముఖ్యంగా ప్రయివేట్ డైయిరీల వైపు రైతులు వెళ్లకుండా రైతులు మదర్ డైయిరీకే పాల పోసేలా ఉండేందుకు ప్రోత్సాహకంగా లీటర్‌కు రూ.4 ప్రత్యేకంగా చెల్లించే డబ్బులు ఆగిపోయాయి. దాంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రెండు వారాలకోసారి చెల్లించాల్సిన బిల్లులు కూడా ఆలస్యమవుతుండడంతో ఉత్పత్తిదారులు ఇబ్బందులు పడుతున్నారు. చలి తీవ్రత పెరగడంతో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతోంది. మరో పక్క పశుపోషణ, దాణా, వైద్యం ఖర్చులు సైతం పెరగడంతో పాడి రైతులు ప్రత్యామ్నాయ వృత్తుల వైపు వెతుకులాట మొదలెడుతున్నారు.

- ఆగిపోయిన లీటర్‌కు రూ.4 ప్రత్యేక నిధులు
- ఉమ్మడి మెదక్ జిల్లాలో రూ.10 కోట్ల బకాయిలు
- చలి తీవ్రతతో తగ్గుతున్న పాల ఉత్పత్తి
- ఉమ్మడి జిల్లాలో 2.50 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి
- గేదెల కొనుగోళ్లకు అందని రుణాలు
- సకాలంలో చేతికందని పాల బిల్లులు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పాల వినియోగం రోజు రోజుకు పెరుగుతోంది. ప్రయివేట్, ప్రభుత్వ డైయిరీలు పోటీ పడి పాల సేకరణ చేస్తున్నాయి. సంగారెడ్డి జిల్లాలో 138585 పాడి గేదెలు, పశువులున్నాయి. జిల్లాలో విజయ డైయిరీకి 101 పాల ఉత్పత్తిదారుల సంఘాలున్నాయి. 148 పాల సేకరణ కేంద్రాల ద్వారా నిత్యం 4900 మంది రైతులు నుండి 15000 లీటర్ల పాలను సేకరిస్తున్నారు. అత్యధికంగా జహీరాబాద్ నుంచి 4639 లీటర్లు, కోహీర్ నుంచి 1405, మామిడిపల్లి నుండి 1825, జోగిపేట నుండి 1469, తడ్కల్ నుండి 756, సదాశివపేట నుండి 928, పుల్కల్ నుండి 277, నారాయణఖేడ్ నుండి 369 లీటర్ల చొప్పున పాల సేకరణ జరుగుతోంది. మెదక్ జిల్లాలో 1.25 లక్షల పాడి గేదెలు, పశువులున్నాయి. జిల్లాలో 6 పాల శీతలీకరణ కేంద్రాలున్నాయి. 132 పాల సేకరణ కేంద్రాల రోజుకు 3 వేల లీటర్ల మేరకు సేకరిస్తున్నారు. మెదక్, రేగోడు, పాపాన్నపేట, శంకరంపేట, కౌడిపల్లి, చేగుంట, రామాయంపేట నుంచి నిత్యం పాల సేకరణ జరుగుతోంది.సిద్దిపేట జిల్లాలో రోజుకు 42 వేల లీటర్ల మేర పాల సేకరణ జరుగుతోంది.

అందని ప్రోత్సాహక ధర

రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య పరిధిలో ఉన్న పాల శీతలీకరణ కేంద్రాల ద్వారా పాల సేకరణ జరుగుతోంది. పాల ఉత్పత్తిదారుల సంఘాల ఆధ్వర్యంలో సేకరించిన పాలను మదర్ డైయిరీ పాల శీత లీకరణ కేంద్రాలకు తరలిస్తారు. పాలఉత్పత్తిదారులు ప్రయి వేట్ డెయిరీలకు పాలుపోయకుండా ఉండేందుకు రైతులకు తగిన ప్రోత్సహకాలు అందిస్తామని రాష్ట్ర పాడి పరిశ్రమా భివృద్ధి సహకార సమాఖ్య ప్రకటించింది. రైతులకు ప్రత్యే కంగా లీటర్‌కు రూ.4 చొప్పున ప్రోత్సహకాన్ని వారి ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించింది. ఆ మేరకు రైతులకు పాల ధరపై అదనంగా రూ.4 ప్రోత్సహక డబ్బులు ఖాతాల్లో జమ కావడంతో ఎక్కువమంది రైతులు ప్రయివేట్ డైయిరీలకు కాకుండా మదర్ డైయిరీకే పాలను పోశారు. అయితే కొంత కాలంగా రైతులకు అందాల్సిన ప్రోత్సహక నిధులు ఆగిపోయాయి. లీటర్‌కు రూ.4చొప్పున ప్రోత్సహకడబ్బులు రైతుల పాలబిల్లులతో పాటు ఖాతాల్లో జమయ్యేవి. ఏడాది కాలంగా రైతులకు ప్రోత్సహక నిధులు ఆగిపోవడంతో సంగారెడ్డి జిలాలోనే పాల రైతులకు రూ.5 కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయి. మెదక్, సిద్ధిపేట జిల్లాల్లోని రైతు లకు రావాల్సిన మరో రూ.5 కోట్ల బకాయిలు కూడా రావా ల్సి ఉంది. కనీసం 15 రోజులకోసారి చెల్లించే బిల్లులు సైతం ఆలస్యంగా అందుతుండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

గేదెల కొనుగోళ్లకు అందని రుణాలు..

పాల ఉత్పత్తి రంగంలోకి ఉపాధి పొందేందుకు ఆసక్తి ఉన్న వాళ్లకు పాడి గేదెలను కొనుగోలు చేసేందుకు అవసరమైన రుణాలివ్వాలి. వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో లబ్దిదారులకు ఇవ్వాల్సిన రుణాల్ని మొక్కుబడిగా తప్ప తగిన ప్రోత్సాహకరంగా ఇవ్వట్లేదు. ముఖ్యంగా ప్రధాన మంత్రి ఉపాధి కల్పన మిషన్ కింద జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో 35 శాతం రాయితీపై రుణాలివ్వాలి. స్త్రీ నిధి కింద రుణాలిస్తారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద కూడా మహిళలకు పాడి పశువులు, గేదెల కొనుగోళ్ల కోసం రుణాలివ్వాలి. ఒక్కో యూనిట్‌కు రూ.లక్ష వరకు రుణంగా ఇవ్వాల్సి ఉంది. అదే విధంగా ఎస్సీ కార్పొరేషన్, గిరిజనాభివృద్ధి సంస్థ ద్వారా కూడా మినీ డైయిరీ యూనిట్ల ఏర్పాటు కోసం స్వయం ఉపాధి పథకం కింద సబ్సిడీపై రుణాలివ్వాలి. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల నుండి ఏలాంటి రుణాలివ్వట్లేదు.ఇందిరా మహిళా శక్తి కింద ఇటీవల కొందరు లబ్ధిదారులకు రుణాలిచ్చారు.సంగారెడ్డి జిల్లాలో 284మందికి మాత్రమే రుణాలిచ్చారు.

పెరిగిన ధాణా ఖర్చులు

పాడి గేదెలు, పశువుల పోషణ కోసం నిత్యం మేత నిమిత్తం ఖర్చులు పెరుగుతున్నాయి. తౌడ్, పత్తిపిట్టు, ఎండుకొబ్బరి దాణా, మొక్కజొన్న దాణా, గోదుమపొట్టు, పెసరపొట్టు వంటి ధరలు విపరీతంగా పెరిగాయి. సూపర్ గ్రాస్(గడ్డి) ధరలు కూడా పెరిగిపోయాయి. వివిధ రకాల దాణా ఖర్చులు క్వింటాల్‌కు రూ.2500 నుంచి రూ.4 వేల వరకు ఉన్నాయి. అదే విధంగా పాడి పశువులకు తరచూ వ్యాధులు వస్తున్నందున వైద్య ఖర్చు కూడా పెరుగుతున్నాయి. మందుల ధరలు పెంచారు. అదే విధంగా పాడి గేదెను కొనుగోలు చేసిన రైతులకు ఇవ్వాల్సిన బీమా ప్రిమియం డబ్బులు కూడా ప్రభుత్వం చెల్లించడంలేదు.



నియంతృత్వ పాలనకే జమిలి ఎన్నికలు

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి
- ప్రపంచానికి దిక్సూచి ఎర్రజెండాలేనని హితవు
- కమ్యూనిస్టుల పోరాట స్ఫూర్తికి భూ భారతి
- పార్టీలో మహిళలకు ప్రాధాన్యతను మెరుగుపర్చాలని సూచన

నవతెలంగాణ-బెజ్జంకి



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ అధికారమే పరమావధిగా నియంతృత్వ పాలన సాగించడానికి జమిలి ఎన్నికల బిల్లును తీసుకువస్తుందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్య వాదులు పోరాటాలకు సిద్ధమవ్వాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేశ్ అధ్వర్యంలో సీపీఐ మండల కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంటక్‌రెడ్డి జిల్లా కార్యదర్శి మంద పవన్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సహజసంపద సమానమైతే మానవుల మధ్య వివక్ష ఉండదని.. వివక్షకు గురవ్వడం వల్లే పోరాటాలు ఉద్భవించాయన్నారు. అనేక రాజకీయ పార్టీలు రంగ రంగుల జెండాలాతో అధికారంలోకి వచ్చినా శూన్యమేనని.. ప్రపంచానికి దిక్సూచి కమ్యూనిస్టులు, ఎర్రజెండాలేనని హితవు పలికారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేసేది.. పేదల పక్షాన పోరాడే పార్టీలకు బడుగులు సముచిత స్థానమివ్వాలని కోరారు. దున్నేవాడిదే భూమి అనే నినాదంతో చేసిన కమ్యూనిస్టుల పోరాట స్ఫూర్తికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణకు అందరూ కంకణ బద్ధులవ్వాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సీపీఐ సమాయత్తమై ఆశించిన స్థానాలు కైవసం చేసుకోవాలని సూచించారు. పార్టీలో మహిళలు లేకపోవడం లోటేనని మహిళలు ప్రాతినిధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేసి ప్రజాప్రతినిధులుగా ప్రాతినిధ్యం వహించాలని అకాక్షించారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు,పెన్షన్,రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్ర ప్రభుత్వం అందించి హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లాధ్యక్షుడు సంగెం మధు,జేరిపోతుల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

73,74 రాజ్యాంగ సవరణ అమలు చేయాలి : చాడ

గ్రామ పంచాయతీలపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం చెలాయించడం వల్ల ఆశించిన నిధులందక గ్రామాలు అభివద్ధిలో కుంటుపడిపోతున్నాయని చాడ వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ చేసిన 73,74 రాజ్యాంగ సవరణను సీఎం రేవంత్ రెడ్డి గుర్తించి అమలు చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ప్రతిపత్తిని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలన్నారు. ప్రజా వ్యతిరేకంగా పరిపాలన సాగించిన ప్రభుత్వాలు..ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నాయని ఎద్దేవా చేశారు. కక్షపూరిత రాజకీయాలకు తావివ్వకుండా పరిపాలన సాగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. గత ప్రభుత్వం అమలు చేసిన ధరణ కంటే భూ భారతి పారదర్శకంగా ఉంటుందని అకాక్షించారు.తమ అస్థిత్వానికి పాటు పడుతామని స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి వస్తే కలిసి పనిచేస్తామని తెలిపారు.

సీఎం హామీని నిలబెట్టుకోవాలి..

శాసనసభ ఎన్నికల ప్రచారంలో బెజ్జంకి మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలుపుతామని పీసీసీ అధ్యక్షుడి హోదాలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని హితవు పలికారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా వ్యవహరించి గత ప్రభుత్వ చేసిన అనాలోచిత నిర్ణయాలకు మండలం ఉనికిని కొల్పోయిందని.. పూర్వ వైభవాన్ని మండల ప్రజలకు అందించేలా తిరిగి కలపాలని.. మండల ప్రజల సహనాన్ని పరీక్షించొద్దని ప్రభుత్వానికి సూచించారు.



పత్తి రైతుల సమస్యలు పరిష్కరించాలి


నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

తెలంగాణలో పత్తి సాగు చేస్తున్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కి నారాయణఖేడ్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ గురువారం వినతి పత్రం అంజదేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. ఈ ఏడాది పత్తి రైతుకు క్వింటాకు రూ.7521 కనీ స మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించిందని, ఇది ఏ మూలన సరిపోవడం లేదన్నారు. వాతావరణంలోని మార్పు తో అధిక తేమను సాకుగా చూపి రైతులకు రూ.100 నుంచి 200 తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేస్తున్నారన్నారు. ఈ పంటలో దిగుబడి కూడా ఎకరానికి ఐదు నుండి 8 క్వింటా ళ్ల మాత్రమే ఉందన్నారు. ఎకరానికి కనీసం రూ.70 వేల నుండి 80 వేల వరకు పెట్టుబడి అవుతుందని.. దాంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాగే కొన సాగితే రైతులు తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదుర్కొం టున్నార న్నారు. కాబట్టి ఈ సమస్యను వెంటనే పరిష్కరి ంచాలని.. రైతులకు పూర్తిమద్దతు ధరను అందించా లన్నా రు. అందు కు మంత్రి సానుకూలంగా స్పందించినట్టు ఎంపీ తెలిపారు.

బుక్ ఫెయిర్‌ను సద్వినియోగం చేసుకోండి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ జి.అంజయ్య

నవతెలంగాణ-పటాన్‌చెరు, రామచంద్రాపురం



ఈనెల 19 నుంచి వచ్చేనెల 29 వరకు నగరంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బుక్ ఫెయిర్‌ను సంగారెడ్డి జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ జి.అంజయ్య సూచించారు. పటాన్‌చెరు, రామచంద్రాపురం పట్టణాల్లోని గ్రంథాలయాలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల్లోని న్యూస్ పేపర్స్, పోటీ పరీక్షల పుస్తకాలను పరిశీలించారు. గ్రంథాలయంలో బాత్ రూమ్, త్రాగునీళ్లు, తదితర సమస్యలతోపాటు సాయంత్రం లైబ్రరీ సమయం పెంచాలంటూ పటాన్‌చెరులో పాఠకులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నగరంలో ఏర్పాటు చేసిన బుక్ ఫెయిర్ డిసెంబర్ 19 నుండి జనవరి 29 వరకు నిర్వహిస్తారన్నారు. గురువారం సాయంత్రం హైదరాబాద్ నగరంలోని లోయర్ ట్యాంక్ బండ్ ఇందిరా పార్క్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బుక్ ఫెయిర్‌ను ప్రారంభించారన్నారు. ఈ బుక్ ఫెయిర్‌లో పోటీ పరీక్షలకు సంబంధించిన అన్ని రకాల పుస్తకాలు అదుబాటులో ఉంటాయన్నారు. జిల్లాలోని గ్రంథాలయాలను జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. సంగారెడ్డి జిల్లాలో మొత్తం 20 గ్రంథాలయాలు ఉన్నాయని, రోజువారీగా న్యూస్ పేపర్లు, నవలలు, విద్యార్థులకు సంబంధించిన పుస్తకాలు, వివిధ పోటీ పరీక్షలకు సన్నదమయ్యే వారికోసం అన్ని రకాల పుస్త కాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రాయికోడ్‌లో 50 లక్షలు, నారాయణఖేడ్‌లో ఫస్ట్ ఫ్లోర్ 60 లక్షలు, ఆందోల్‌లో ఫస్ట్ ఫ్లోర్ 60 లక్షలలతో గ్రంథాలయాలను అభివృద్ధి పరుస్తున్నామన్నారు. పటాన్‌చెరు గ్రంథాలయం అభివృద్ధి గురించి జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యేతో చర్చిస్తామన్నారు. జిల్లాలోని అన్ని గ్రంథాలయాలను మోడల్ గ్రంథాలయా లుగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రతీ గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలతో పాటు అన్ని విధాలుగా మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో పటాన్‌చెరులో స్థానిక లైబ్రేరియన్ వెంకటరమణ, పాఠకులు, రామచంద్రాపురంలో లైబ్రేరియన్ తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

బహుజనుల వీరుడు కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్



నవతెలంగాణ-పటాన్‌చెరు

హైదరాబాద్ నగర మేయర్‌గా పనిచేసి.. ముందు చూపుతో చేసిన నగర మాస్టర్ ప్లాన్ చిరస్థాయిగా నిలిచిపోవడమే కాకుండా ముదిరాజ్ మహాసభ సంఘం ఏర్పాటు చేసి వ్యవస్థాపక అధ్యక్షుడిగా చరిత్రలో నిలిచిపోయిన నేత కీర్తిశేషులు కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. కొరవి కృష్ణస్వామి వర్ధంతి పురస్కరించుకొని గురువారం చిట్కుల్లోని ఆయన నివాసంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. బహుజనుల ముద్దుబిడ్డ మహానేత కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ అని ఆయన ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, పాత్రికేయుడు, విద్యావేత్త, బహుముఖ ప్రజ్ఞాశీలి అని ఆయన బహుజనుల పక్షాన ఉండి వారి అభివృద్ధికి ఎంతో కృషి చేశాడన్నారు. ముదిరాజ్ జాతి ఐక్యత కోసం ముదిరాజ్ మహాసభ సంఘాని స్థాపించి వారి అభివృద్ధి కోసం ఎనలేని సేవలందించారని గుర్తు చేశారు. ఆ మహానేత ఆశయాలను ఆయన స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లి రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు.

ఏఎన్ఎమ్‌లకు రాత పరీక్ష విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రెండో ఏఎన్ఎంలు, ఈసీ ఏఎన్ఎంలు, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంలు, వైద్య విధాన పరిషత్ ఏఎన్ఎంలు, హెచ్ఆర్డి ఏఎన్ఎంలు, ఇతర అన్ని రకాల ఏఎన్ఎంలను రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక డీఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం సూపరింటెండెంట్ శ్రీవాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రెండుసార్లు యూనియన్లతో చర్చలు జరిపినప్పటికీ ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడడం లేదన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఏఎన్ఎం అందర్నీ డైరెక్ట్‌గా రెగ్యులర్ చేయడానికి అవకాశాలు ఉన్నా. ప్రభుత్వం దానిపై దృష్టి పెట్టకుండా మొండిగా రాత పరీక్ష ద్వారానే రిక్రూట్మెంట్ చేస్తామంటున్నదన్నారు. ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్‌లో 1520 పోస్టులు ప్రకటించి యూనియన్లతో చర్చల అనంతరం 400 పైచిలుకు పోస్టులు పెంచిందన్నారు. గతంలో లేని పోస్టులు చర్చల అనంతరం ఎలా పెరిగాయన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన, సబ్ సెంటర్ ప్రాతిపదికన లెక్కలు తీస్తే ఏఎన్ఎం పోస్టులు పెరగడానికి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయన్నారు. రాత పరీక్ష ద్వారానే పోస్టుల్ని నింపుతామనడం వల్ల 20ఏండ్లుగా పనిచేస్తున్న ఏఎన్ఎంలు నష్టపోతారన్నారు. కొత్తగా వచ్చిన విద్యార్థులతో పోటీ పడిరాయడం వల్ల వారికి నష్టం జరుగుతుందన్నారు. ఇదే వైద్య ఆరోగ్యశాఖలో గతంలో పారామెడికల్ సిబ్బందిని, మెడికల్ ఆఫీసర్లను ఎలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేసినప్పటికీ ఏఎన్ఎంల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరి ఎందుకు అవలంబిస్తున్నదన్నారు. కాబట్టి కాంట్రాక్ట్ ఏఎన్ఎం అందరిని రెగ్యులర్ చేయాలన్నారు. ఏఎన్ఎంలకు రాత పరీక్ష విధానాన్ని రద్దుచేసి అందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు మాధవి, సంపూర్ణ,దీపిక విజయా, కళ్యాణి,శ్రావణి పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ వీవోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రమ

నవతెలంగాణ-జోగిపేట, నారాయణఖేడ్‌రూరల్





ఐకేపీ వీవోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రమా డిమాండ్ చేశారు. ఐకేపీ వీవోఏలకు హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, ప్రమాద బీమా ఎస్ ఎస్‌సి ఎఫ్ కల్పించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ డివిజన్ కార్యదర్శి రమేష్ అధ్యక్షతన స్థానిక ఐబీలో గురువారం సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అందోల్ డివిజన్‌లో వీవోఏల డివిజన్ సదస్సును జోగిపేట్ మార్కెట్‌యార్డ్‌లో జి.మల్లయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆయా సమావేశాలకు ముఖ్య అతిథిగా ఎస్.రమ హాజరై మాట్లాడుతూ.. గ్రామాల్లో మహిళలకు అనేక అంశాలపై వీవోఏలు అవగాహన కల్పిస్తూనే.. మహిళ సంఘాలను బ్యాంకుల వద్దకు తీసుకెళ్లి వారికి రుణాలు ఇప్పిస్తూ అభివృద్ధికి తోడ్పడుతున్నరన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో వీఏవోలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. కాబట్టి వీఏవోలు ఐకెపి సర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. పెరిగిన ధరలకు అనుకూలంగా వారికి కనీస వేతనం రూ.18000 ఇవ్వాలని, ప్రమాద బీమా ఎస్ఆర్పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఖేడ్‌లో ఐకెపి వీవోఏల జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శి నగేష్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు.. వీవోఏలు చేస్తున్న ధర్నా దగ్గరికి కాంగ్రెస్ నాయకులు వచ్చి తమ ప్రభుత్వం వస్తే అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారన్నారు. రూ.18 వేల రూపాయలు వేతనం చెల్లిస్తామని నమ్మబలికి.. అధికారంలోకి వచ్చిన తర్వాత వీవోఏలను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో వివోఏల ఉద్యోగుల కోసం ప్రత్యేక బడ్జెట్ పై అలాగే వారికి వేతనం పెంచాలని గుర్తిస్తూ సర్క్యులర్ తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనియెడల పార్లమెంట్ ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో జోగిపేటలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు, డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్, వీవోఏ జిల్లా అధ్యక్షులు నగేష్, కోశాధికారి మల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, నాయకులు ఆంజనేయులు, నరేందర్, విజయ, స్వప్న, అనిత, అశోక్, మల్లేశం, నారాయణఖేడ్‌లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిల్, మాణిక్యం, వీవోఏ జిల్లా కోశాధికారి మల్లయ్య, సహాయ కార్యదర్శి, నాయకులు సంతోష్, వీవోఎల వివిధ మండల అధ్యక్ష కార్యదర్శులు ఏసు రాములు, శ్రీనివాస్, విజయ్ కుమార్, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

సఫాయి కర్మచారిస్ జాతీయ కమిషన్ చైర్మెన్‌ను కలిసిన ఇమ్మయ్య

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి జిల్లాకు విచ్చేసిన సఫాయి కర్మచారిస్ జాతీయ కమిషన్ చైర్మెన్ యమ్. వెంకటేషన్ జిని సంగారెడ్డి జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య, మాచునూరి చంద్రశేఖర్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శానిటేషన్ వర్కర్ల సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల వారు శానిటేషన్‌లో పనిచేస్తున్నారని.. కాబట్టి వారికి కార్పొరేటు వైద్యం, వారి పిల్లలకి కార్పొరేట్ విద్య అందించే విధంగా కృషి చేయాలని కోరారు.

అంత్యక్రియలకు వీవీఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని మల్లన్న బస్తీలో నివసించే బీహార్‌కు చెందిన అరవిందరామ్(26) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి.. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పేద కుటుంబానికి అండగా నిలుస్తూ వీవీఆర్ ఫౌండేషన్ తరపున అంత్యక్రియల నిమిత్తం రూ.5,000 సాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. కష్టకాలంలో వీవీఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, మాజీ ఎం.పీ.టీ.సీ కృష్ణంరాజు, రవీందర్ రెడ్డి, దీననాథ్, జైరాం, కృష్ణ సింగ్, మహేష్ రామ్, బాధిత కుటుంబ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్ ఫహీమ్‌ను నాచారంలోని ఆయన కార్యాలయంలో మాజీ విద్యార్థి నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. తోటి విద్యార్థి నాయకుడు, మిత్రుడు ఇటీవల ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్‌గా ఎన్నిక కావడం చాలా ఆనందంగా ఉందన్నారు.



వివాహ వేడుకలకు హాజరైన నాయకులు

నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్‌కల్ గ్రామానికి చెందిన సయ్యద్ అహ్మద్ కుమార్తె వివాహం ముంగి ఎస్ఎల్ఆర్ కళ్యాణ మండపంలో గురువారం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలో టీజీఐడీసీ మాజీ చైర్మెన్ తన్వీర్, టీఎస్ ఎస్‌సీడీసీ మాజీ చైర్మెన్ నరోత్తంలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారితోపాటు జిల్లా జనరల్ సెక్రెటరీ గోవర్ధన్ రెడ్డి, సిద్ధి లింగయ్య స్వామి, డీలర్ జలీల్, జమీల్, జైపాల్, మక్సుద్ తదితరులు పాల్గొన్నారు.



బ్యాంకు సేవలు విశిష్టపరిచేందుకు చర్యలు

నవతెలంగాణ-జహీరాబాద్

తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను మరింత మెరుగుపరిచేందుకు అన్ని విధాల చర్యలు చేపడుతున్నట్టు ఆ బ్యాంకు చీఫ్ మేనేజర్ హరీష్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని బ్రాంచ్‌ను గురువారం పరిశీలించారు. అనంతరం వినియోగదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 493 బ్రాంచీలు ఉన్నాయన్నారు. ఈ బ్రాంచీలన్నీ హైదరాబాద్ ప్రధాన కార్యాలయం కింద విధులు నిర్వహిస్తున్నాయన్నారు. సేవలను మెరుగుపరిచేందుకు ఈనెల 28వ తేదీ నుంచి 31 వరకు బ్యాంకు సేవలన్నీ నిలిచిపోతాయని.. అందుకు వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బ్యాంకుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసేందుకు యూపీఐ, ఏటీఎం, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలను మెరుగుపరచడంలో భాగంగా ఈ సేవలన్నీ ఐదు రోజులపాటు స్తంభిస్తాయన్నారు. అందుకు వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో స్థానిక బ్రాంచ్ మేనేజర్ విక్రనాథరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సర్వ శిక్ష ఉద్యోగుల సమ్మెకు యూటీఎఫ్ మద్దతు

నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా సర్వ శిక్ష, కేజీబీవీ ఉద్యోగ, ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ మేరకు టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు సమ్మె శిబిరాన్ని గురువారం సందర్శించి మద్దతు తెలిపారు. అనం తరం ఆయన మాట్లాడుతూ.. శ్రమ దోపిడీకి గురవుతున్న సర్వ శిక్ష ఉద్యోగులు, కేజీబీవీల్లో పనిచేస్తున్న టీచర్లు, ఉద్యోగులు అందరికీ మినిమం టైం స్కేల్ అన్ని రకాల అలవెన్సు ఇవ్వాలని కోరారు. అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని, సెలవులు ఇవ్వాలని, హెల్త్ కార్డులు ఇచ్చి ఉచిత వైద్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత ఇవ్వా లని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సర్వ శిక్ష ఉద్యోగుల ప్రధాన డిమాండ్ మినిమం టైం స్కేల్ ప్రకటన చేసి సమ్మె విరమింపజేయాలన్నారు. లేనిపక్షంలో సమ్మె ఉధృత అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ కన్వీనర్ రాజేశ్వరి,ఉద్యోగులు కేజీబీవీ ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు రూ.10 వేల సాయం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బీహార్‌కి చెందిన అరుణ్ కుమార్ ఉపాధి కోసమని ఐదేండ్ల క్రితం వలస వచ్చి బొల్లారం మున్సిపల్ ప్రాంతంలోని మల్లన్న బస్తీలో నివాసం ఉంటున్నాడు. అరుణ్ కుమార్ బుధవారం రోజున బాత్రూం కెళ్ళి పడిపోగా తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఈ విషయాన్ని కాలనీవాసులు బొల్లారం బీజేపీ అధ్యక్షులు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డికి చెప్పడంతో.. గురువారం రోజున అరుణ్‌కుమార్ మృతదేహాన్ని సందర్శించారు. కాగా అతనికి ముగ్గురు పిల్లలని అందులో ఒకరు కేవలం పదిరోజుల బాబు మాత్రమే అని తెలిసి చలించిపోయాడు. అంత్యక్రియలకు తనవంతుగా రూ.10వేల సాయం చేశారు. పిలవగానే వచ్చి ఆ కుటుంబానికి సాయం చేసినందుకు కాలనీవాసులు ఆనంద్ కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఆ పేద కుటుంబం దగ్గర వైద్యం ఖర్చులకు రూ.50,000 ఉంటే అరుణ్ కుమార్ బతికేవాడు అన్నారు. ప్రతి ఒక్కరూ ఈఎస్ఐ, పిఎఫ్ ఉంటేనే కంపెనీలో పని చేయండి అని కాలనీవాసులకు సూచించారు.

అమిత్ షా తక్షణమే క్షమాపణలు చెప్పాలి

నవతెలంగాణ-కల్హేర్



అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా.. వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నిజాంపేట్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సీమాన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారతదేశ సకల జనులకు సర్వహక్కులను ప్రసాదించి బాధ్యతలను అప్పజెప్పి మార్గదర్శిగా నిలిచిన అంబేద్కర్ భారతీయ సమాజానికి ఆరాధ్యుడన్నారు. అంబేద్కర్‌ను కించపరిచే విధంగా అమిత్ షా మాట్లాడిన తీరును కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి బాధ్యత వహించి మంత్రి పదవికి రాజీనామా చేయాలన్నారు.

ప్రతీరోజు నాణ్యమైన భోజనం అందించాలి

- ఆహారంలో క్వాలిటీ తగ్గితే.. ఊరుకునేది లేదు
- సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు
- మైనార్టీ గురుకుల పాఠశాల సందర్శన
- విద్యార్థినులతో కలిసి భోజనం..

నవతెలంగాణ-జోగిపేట





గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల విద్యార్థులకు ప్రతీరోజు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. జోగిపేట మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలతో పాటు వంట గదిని, వంటకు ఉపయోగించుకునే సామాగ్రీని, పప్పు దినుసులు, బియ్యం, వంట నూనేలను పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య వివరాలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని వసతులు, విద్యాబోధన విషయాలను, భోజనం నాణ్యతపై విద్యార్థుల ద్వారా ఆరా తీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు అందిస్తున్న భోజనం విషయంలో ఏమాత్రం క్వాలిటీ తగ్గించినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం కొత్తగా అమలు చేసిన మోనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించకుండా నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కళాశాల ప్రిన్సిపల్, కేర్ టేకర్‌లు భోజనం వండే సమయంలో, విద్యార్థులు భోజనం చేసే టైంలో కిచెన్ షెడ్యూల్ డైనింగ్ హాల్‌లో ఉండాలన్నారు. వంట చేస్తున్న సందర్భంలో హేడ్ క్యాప్‌ను ధరించాలని, వడ్డించే సమయంలో చేతులకు గ్లౌస్‌లు వేసుకొవాలని, ఇలా అన్ని సందర్భాల్లో శుభ్రతను పాటించాలని సూచించారు. అంతకుముందు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్స్‌కు స్థానిక లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాలులో జరుగుతున్న తరంగిణి కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో పాండు, మండల ప్రత్యేకాధికారి గీతా, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి, ఎంపీడీవో రాజేష్, ఎంఈవో కృష్ణ, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సౌజన్య, సిడిపిఓ ప్రియాంక, సూపరైజర్లు, అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్, తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదకర బీటీరోడ్లు బాగు చేయాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని చాల్కి నుంచి మూర్తుజాపూర్, కాకిజనవాడ, చీకుర్తి, గ్రామీణ రోడ్లు అధ్వానంగా తయారై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్ల గుండా ప్రయాణాలు చేస్తే అటు ఆరోగ్యంతోపాటు వాహనాలు సైతం దెబ్బతిని ఆర్థికంగా నష్టపోతున్నామని పలువురు ఆరోపిస్తున్నారు. కంకర తేలి ఉండడంతో.. బైక్‌లపై వెళ్లే వారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన దుస్థితి నెలకొన్నదని మండిపడుతున్నారు. ఆర్అండ్‌బి అధికారులు పర్యవేక్షణా లోపం వల్లే రోడ్లు దెబ్బతిన్నాయని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. రోడ్లు బాగు చేయాలని కోరుతున్నారు.

ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, సురక్షిత ప్రయాణం చేయాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో పాశమైలారం పారిశ్రామిక వాడలో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మండలంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి (సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్) ఆధ్వర్యంలో పాశమైలారం ఇండస్ట్రియల్ ఏరియా ట్రాఫిక్ పోలీసు స్టేషన్ వద్ద గల కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించి, సురక్షిత ప్రయాణం చేయాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ చేసినట్లయితే హై రెజల్యూషన్ గల ఎయం.పిఆర్ సిసి కెమెరాల ద్వారా ఫైన్ విధించడం జరుగుతుందన్నారు. అన్ని పరిశ్రమలకు సంబంధించిన యాజమాన్యాలు సొసైటీలో సభ్యులుగా చేరాలని సూచించారు. ఈ సొసైటీ ద్వారా పరిశ్రమలు, పరిశ్రమలలో పని చేస్తున్న ఉద్యోగులు, మహిళా ఉద్యోగుల భద్రత కు భరోసా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్ ద్వారా జిల్లాలో పరిశ్రమల భద్రత, మహిళల రక్షణ, రవాణా, ట్రాఫిక్ రద్దీ, ఫైర్ సేఫ్టీ, ఇండస్ట్రీస్ సెక్యూరిటి, సైబర్ నేరాలు తదితర సమస్యల నివారణకు ప్రత్యేక కృషి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఎస్ఎస్-ఎస్‌సి జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, వివిధ పరిశ్రమల పారిశ్రామిక వేత్తలు, పటాన్ చెరు సబ్‌డివిజన్ సీఐలు వినాయక రెడ్డి, స్వామి గౌడ్, నాగరాజ్, ట్రాఫిక్ సిఐ లాలు నాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనుమానితులుంటే పోలీసులకు సమాచారం ఇవ్వండి

- పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి
- చిట్కుల్ వడ్డెర కాలనీలో పోలీసుల కార్డన్ సెర్చ్
- ఎలాంటి పత్రాలు లేని 60 బైక్‌లు, 3 కార్లు, 10 ఆటోల స్వాధీనం

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఎవరైనా అనుమానితులుగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పటాన్‌చెరు మండలంలోని చిట్కుల్ వడ్డెర కాలనీలో ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్‌చెరు ఇన్‌స్పెక్టర్ వినాయక రెడ్డి, క్రైమ్ సీఐ రాజు, డివిజన్ ఇన్‌స్పెక్టర్లు, డివిజన్ సబ్ ఇన్‌స్పెక్టర్లు పది మంది, సిబ్బంది, వంద మంది, పీసీలు, 20 మంది స్పెషల్ పార్టీ పోలీసులతో గురువారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కాలనీలోని ప్రతి ఇంటిని తనిఖీ చేసి అనుమానితులను పరిశీలించారు. సరైన పత్రాలు లేని 60 బైక్‌లు, 3 కార్లు, 10 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాలనీ వాసులు అనుమానితులపై అనుమానాలుంటే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని, కొత్త వారికి ఇళ్లు అద్దెకు ఇచ్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎవరు గంజాయి వాడకూడదని సూచించారు, ఎవరు ఎలాంటి నేరాలకు పాల్పడొద్దని, కాలనీలో అనుమానితులెవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఎవరు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దన్నారు. ప్రజలు అత్యవసర సమయాల్లో 100కు కాల్ చేయాలని, సైబర్ నేరగాళ్ల వలలో పడకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

గీతంలో 'లక్ష్య-2024' క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-పటాన్‌చెరు




గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (జీఎస్బీ) హైదరాబాద్‌లో రెండ్రోజుల అంతర్ కళాశాల క్రీడా పోటీలను 'లక్ష్య-2024' పేరిట గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు క్రీడా జ్యోతిని వెలిగించి, పోటీలు ప్రారంభమైనట్టు లాంఛనంగా ప్రకటించారు. విద్యార్థులంతా వివిధ క్రీడలలో పాల్గొనేలా ప్రోత్సహించడంతో పాటు బృంద స్ఫూర్తి, సాహచర్యాన్ని ప్రోత్సహించే సమ్మిళిత, ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పే లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేశారు. ఈ క్రీడలు కేవలం పోటీకి సంబంధించినదే కాదని, ఇది నేర్చుకోవడం ఎదగడం, తోటి విద్యార్థులతో శాశ్వత సంబంధాలను ఏర్పరచుకోవడమని ప్రొఫెసర్ డీ.ఎస్.రావు ఉద్బోధించారు. ఔత్సాహిక విద్యార్థులను ఎమరాల్డ్, డైమండ్, పెరల్, రూబీ, టోపాజ్, సఫైర్ పేరుతో ఆరు బృందాలను ఏర్పాటు చేసి, వారిలో నిబిడీకృతంగా ఉన్న ప్రతిభ, నాయకత్వ లక్షణాలు వెలికితీసేలా ప్రోత్సహిస్తున్నారు. విజేతలకు పతకాలు, ట్రోఫీలతో పాటు ప్రశంసాపత్రాలను కూడా అందజేయనున్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జీఎస్బీ డైరెక్టర్ ఇన్ ఛార్జి డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, ఇందులో పాల్గొనే వారికి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించే అవకాశంతో పాటు విలువైన పాఠాలను స్వయంగా నేర్చుకుని, తమంత తాముగా ఎదగడానికి వేదికగా ఆమె అభివర్ణించారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ మాట్లాడుతూ.. 'లక్ష్య' వంటి పోటీలు అమూల్యమైన అనుబంధాలను ఏర్పరచడమే గాక, మంచి స్నేహాలను కూడా సృష్టిస్తాయన్నారు. స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ నారాయణరావు చౌదరి వందన సమర్పణతో ప్రారంభోత్సవ వేడుకలు ముగిశాయి. టోపాజ్, ఎమరాల్డ్ జట్ల మధ్య ఉత్కంఠభరితమైన క్రికెట్ మ్యాచ్ తో పోటీలు శ్రీకారం చుట్టుకుని, అందులో పాల్గొనేవారి ఉత్సాహాన్ని, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శింపజేశాయి. పీజీ ప్రోగ్రామ్ చైర్ పర్సన్లు డాక్టర్ శశికాంత్ కొంపెల్లి, డాక్టర్ ఎ.సుబ్రహ్మణ్యం తదితరులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అధ్యాపక సమన్వయకర్త డాక్టర్ రూపలత, విద్యార్థి సమన్వయకర్తలు యతేష్, రఘులతో కలిసి ఈ పోటీలను నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. పలువురు అధ్యాపకులు, సిబ్బంది ప్రతి ఈవెంట్ లో విద్యార్థులకు మద్దతిస్తూ, వారిని ఉత్సాహపరిచారు. ఒక్కో జట్టు ఒక్కో రంగు దుస్తులు ధరించి, మొత్తం క్రీడా మైదానంతా వర్ణశోభితంగా మారి, విద్యార్థుల ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తోంది.

అమిత్ షాను పదవి నుంచి తొలగించాలి

- పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలి
- సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-సంగారెడ్డి, నారాయణఖేడ్‌రూరల్





రాజ్యసభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేశారని.. ఆయన్ను వెంటనే కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించి, పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలని కోరుతూ సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంగారెడ్డిలో స్థానిక ఐబి నుంచి కొత్త బస్టాండు వరకు గురువారం ర్యాలీ చేపట్టారు. ఖబర్దార్ అమిత్ షా అంటూ నినాదాలు చేస్తూ అంబేద్కర్ ఫోటోలు పట్టుకొని ప్లకార్డులతో నిరసన నిర్వహించారు. అలాగే నారాయణఖేడ్‌లో నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్‌చౌక్ దగ్గర అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అశోక్, ప్రముఖ న్యాయవాది రామారావు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఇమ్మయ్య, న్యాయవాది లక్ష్మి ఖేడ్‌లో కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్, సామాజిక ఉద్యమ నేత కొఠారి నర్సింలు, భీం ఆర్మీ అధ్యక్షులు తుకారాం మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి దేశ హోం శాఖ మంత్రిగా పనిచేస్తున్న అమిత్ షా.. నిండు రాజ్యసభలో మహనీయులు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. అంబేద్కర్ పీడిత వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని.. అలాంటి మహనీయుడిపై అనుచితంగా మాట్లాడటం సరికాదన్నారు. బీజేపీ మొదటి నుంచి బయట అంబేద్కర్‌కి నివాళులు అర్పిస్తూనే అంబేద్కర్ వాదాన్ని, భారత రాజ్యాంగాన్ని లేకుండా చేయాలని చూస్తున్నదని ఆరోపించారు.రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని తీసుకురావాలని చూస్తున్నారన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాళ్ల కుట్రలను సాగనివ్వమన్నారు. తక్షణమే అమిత్ షాను హోం మంత్రి పదవి నుంచి తొలగించలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవమానించినందుకు అమిత్ షా దేశ ప్రజలందరికీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఖేడ్‌లో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు మాట్లాడుతూ.. ఈ దేశ ప్రజలు జీవించడానికి కావాల్సిన జీవించే హక్కు, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం ఇలా అనేక రకాలైన ప్రజాస్వామిక విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ ని 'స్మరించడం' ఏ నేరం కిందికి వస్తుందో అమిత్ షా రుజువు చేయాలన్నారు. అంబేద్కర్ శాస్త్రీయమైన ఆలోచనలను అమలు చేయకుండా అశాస్త్రీయమైన మనువాద భావజాలాన్ని పదేపదే పార్లమెంట్‌లో ప్రస్తావించడం అమిత్ షా అనాగరికమైన ఆలోచనలకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డిలో దళిత సామాజిక ప్రజా సంఘాల నాయకులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బి.అశోక్, సీనియర్ నాయకులు అనంతయ్య, రాములు, లక్ష్మయ్య, జైపాల్ నాయక్, రాజేందర్ నాయక్, మాజీ సర్పంచ్‌లు సాగర్, నాగరాజ్ , ప్రభుదాస్, ప్రవీణ్, పవన్, బస్వరాజ్ ,నగేష్, దాసు, కృష్ణ, బాలరాజ్, దత్తు, ఉదయ్, యాదగిరి, సాగర్, సురేష్, సురేష్ నాయక్, అఖిల్, ఖేడ్‌లో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జంబల్ సంతోష్, దళిత సామాజిక ఉద్యమ నాయకులు ప్రసాద్ శ్రీనివాస్, భీం ఆర్మీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పర్మినెంట్ రిక్రూట్‌మెంట్ కోసం పోరాడుదాం

- భేల్ కంపెనీ గేటు ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-రామచంద్రాపురం



భేల్ పరిశ్రమలో పర్మినెంట్ రిక్రూట్మెంట్, కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అందించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం కంపెనీ గేటు ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ.. భేల్ యాజమాన్యం వెంటనే రామచంద్రాపురం యూనిట్‌లో ఆర్టిజన్ రిక్రూట్మెంట్ చేపట్టాలని, కాంట్రాక్ట్ కార్మికులకు సెంట్రల్ గవర్నమెంట్ కనీస వేతనం అమలు చేయా లని డిమాండ్ చేశారు. డిసెంబర్ 4వ తేదీన ఆల్ ఇండియా భేల్ సిఐటియు కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్ భేల్ భూపాల్ లో నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ జేఎంసీ మెంబర్ కామ్రేడ్ తపన్ సెన్ హాజరై భేల్ పరిశ్రమలో పర్మనెంట్ ఆర్టిజన్ రిక్రూట్మెంట్ జరగకపోతే కంపెని మనుగడే ప్రమాదకరం అవుతుందన్నారు. ఎఫ్‌టీఏను అన్ని యూనిట్లలో పూర్తిగా వ్యతిరేకించాలని డిమాండ్ చేశారన్నారు. రామచంద్రాపురం భేల్ సంస్థలో వెంటనే రిక్రూట్మెంట్ చేయాలని, దానికోసం భేల్ సంస్థ పై ఒత్తిడి తీసుకువస్తామని ఈ సందర్భంగా సీఐ టీయూ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంట య్య, బాషా , శ్రీనివాస్, వీరాన్ రావ్, కుమార స్వామి, సతీష్ బాబు, తిరుపతి, లింగరాజు, ప్రభాకర్, నాగయ్య, అజిత, రమేష్ తదిరులు పాల్గొన్నారు. అనంతరం కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.వి రాజాకు వినతిపత్రం అందజేశారు.

సమగ్ర శిక్ష సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

గత పదమూడు రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, వెంటనే సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సోమశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మయ్య యాదవ్, రాష్ట్ర కౌన్సిలర్ రాజి రెడ్డి, జిల్లా కార్యదర్శి బాణోత్ రవీందర్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సమ్మె శిబిరం వద్ద టీపీటీఎఫ్ కరపత్రాన్ని గురువారం విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేజీబీవీలలో స్పెషల్ అధికారి, సీఆర్టీ, పిజిసిఆర్టీ, పిఈటీ, అకౌంటెంట్, ఏఎన్ఎం, కంప్యూటర్ ఇన్స్ ట్రక్టర్, 20 ఏండ్లుగా కనీస వేతనం లేకుండా కాంట్రాక్ట్ పద్ధతిన పనిజేస్తున్నారన్నారు. అదేవిధంగా సమగ్ర శిక్షలో మండల స్థాయిలో యం.ఐ. ఎస్ కోఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, మెస్సెంజర్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్, జిల్లా స్థాయిలో ఏపీవో, సిస్టం అనాలిస్ట్, టెక్నీకల్ పర్సన్, అటెండర్, డివిజన్ స్థాయిలో డీఎల్ ఏంటి లు ఫిక్సడ్ వేతనంపై పనిచేస్తున్నారన్నారు. వారికి సమాన పనికి సమాన వేతనం అన్న సుప్రీమ్ కోర్ట్ తీర్పును అమలు చేయడంలేదన్నారు. విద్యారంగంలో క్రియాశీలకంగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి, బోధన సిబ్బందిని రెగ్యులర్ ఉపాధ్యాయులుగా, బోధనేతర సిబ్బందిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి, వేతన స్కెలును అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.





యూటీఎఫ్ మహాసభలు జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూ టీఎఫ్) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు పిలుపు నిచ్చారు. ఈ మేరకు గురువారం టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 28, 29, 30 తేదీల్లో నల్లగొండ పట్టణంలో మహాసభలు జరుగుతాయన్నారు. ఈ మహాస భలకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభు త్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతిరెడ్డిపల్లి పాఠశాలను సందర్శించి మండల విద్యాధికారి ఏ.విద్యా సాగర్ చేతుల మీదుగా మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పి. శ్రీనివాసరావు, సంగారెడ్డి మండల ఉపాధ్యక్షులు బి. కమలాకర్ రావు, వీణాదరి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుచరిత నాయకులు శ్రీనివాస్, శివకుమార్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లారీ, బైక్ ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

గంగ్వార్ చౌరస్తాలో లారీ, బైక్ ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు కాగా.. సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నది.

జిల్లాలో నేరాల కట్టడికి మరింత కృషి

- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి
- శివ్వంపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ
- సీసీ కెమెరాల పనితీరు మెరుగు పరచాలని సూచన



నవతెలంగాణ-శివ్వంపేట

జిల్లాలో నేరాల అదుపునకు ప్రతి నిత్యం పోలీస్ సిబ్బంది కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం శివ్వంపేట పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గ్రామాలలో అపరిచితులు, అనుమానితులు కనబడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. గ్రామాలలో, పోలీస్ స్టేషన్‌లలో ఉన్న సీసీ కెమెరాల పనితీరును మరింత మెరుగు పరచాలని సిబ్బందికి సూచించారు. శాంతి, భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల వివరాలను అడిగి తెలుసుకుని, పలు రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ వెంకటరెడ్డి, సీఐ రంగ కృష్ణ, శివ్వంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డి, తూప్రాన్ ఎస్ఐ సదానందం, హెడ్ కానిస్టేబుల్ సాయిలు, దేవదాసు, కానిస్టేబుల్లు, సిబ్బంది పాల్గొన్నారు.

చలో అసెంబ్లీకి వెళ్తున్న మాల మహానాడు నాయకులు అరెస్ట్



నవతెలంగాణ-మెదక్ డెస్క్

తూప్రాన్ మండలం నుంచి చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలు దేరిన మాల మహానాడు నాయకులను తూప్రాన్ ఎస్ఐ శివానందం గురువారం ఉదయం అరెస్టు చేశారు. మాల మహానాడు ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న తూప్రాన్ పట్టణ మాల మహానాడు ముఖ్య నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ మామిడి వెంకటేష్, మాల మహానాడు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సామల అశోక్, నాయకులు కొరబోయిన ప్రవీణ్ కుమార్, దొంతి రాజేశ్వర్, చిట్టిమిళ్ల అనిల్ కుమార్ లను తూప్రాన్ పోలీస్ స్టేషన్ నందు ముందస్తు అరెస్టు చేసినట్లు తూప్రాన్ ఎస్సై శివానందం ఒక ప్రకటనలో తెలిపారు.

కేటీఆర్ అరెస్టును ప్రభుత్వం విరమించుకోవాలి

నవతెలంగాణ-మెదక్



కేటీఆర్ అరెస్టును ప్రభుత్వం విరమించుకోవాలని కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి లాభాలను తీసుకొచ్చిన ఫార్ములా ఈ రేస్ కేసులో అక్రమంగా కేసులు వేసిన ఈ ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరిస్తున్నామన్నారు. అసెంబ్లీలో కేటీఆర్, హరీశ్‌రావు దాటిని తట్టుకోలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పించుకోవడానికి కేటీఆర్ పై కేసు వేసి భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అడగకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తుంది. ఫార్ములా ఈ రేసులో రాష్ట్రానికి లాభాలు తీసుకొచ్చిన కేటీఆర్‌పై అక్రమ కేసులు వేసి వేధిస్తే ఈ ప్రభుత్వానికి ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.

నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న ప్రముఖులు

- ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్

నవతెలంగాణ-శివ్వంపేట



బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి, పాంబండ మాజీ సర్పంచ్ తాటికొండ అనిత రాజశేఖర్ గౌడ్ నూతన గృహప్రవేశ కార్యక్రమం గురువారం పాంబండలో జరుగగా జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, ఎంపీపీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాజశేఖర్ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజ కార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కైలాస్ రాంచందర్ గుప్త, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

టూరిజం అభివృద్ధిలో మెదక్‌ను చేర్చాలి

- ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్



టూరిజం అభివృద్ధిలో మెదక్‌ను చేర్చాలని శాసనమండలిలో మెదక్ ఎమ్మెల్యే షేర్ సుభాష్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి మెదక్ రావడానికి రెండు గంటల సమయం పడుతుంది అని అంత దగ్గరలో ఉన్న మెదక్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. నర్సాపూర్‌లో అటవీ విస్తరించి ఉందని అక్కడి నుంచి కొల్చారం జైన మందిరం దాని పక్కనే మెదక్ ప్రఖ్యాతిగాంచిన మెదక్ జిల్లా ఉందని అక్కడే ఆశయాలు రెండో అతిపెద్ద చర్చిగా పేరుగాంచిన మెదకు మహాదేవళం ఉందన్నారు. దాని సమీపంలోని పోచారం అభయారణ్యంతో పాటు ప్రాజెక్టు సైతం ఆనందకరంగా ఉంటుందని ఆయన ప్రభుత్వానికి తెలిపారు. సందర్శకులకు వీలుగా అభివృద్ధి చేయాలని కోరారు.

అసెంబ్లీ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు

నవతెలంగాణ-కౌడిపల్లి



మాలల హక్కుల కోసం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులతో ప్రభుత్వ అణచివేసిం దని, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవ్ ఆవేదన వ్యక్తం చెందారు. గురువారం రాష్ట్ర మాలల హక్కుల సంఘం పిలుపుతో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉండడంతో ప్రభుత్వం ఎక్కడివారిని అక్కడ పోలీసులతో మాల మహానాడు నాయకులను అర్ధరాత్రి అరెస్టు చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చెందారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఊరట్ల శివ, మండల అధ్యక్షులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-కౌడిపల్లి మెదక్

గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు.

ఈనెల 22న రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ మెదక్ కేథడ్రల్ చర్చ్ సందర్శన, కుల్చారం మండలం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల లో విద్యార్థినిలతో ముఖాముఖి కార్యక్రమానికి హాజరవుతారని ఆయన అన్నారు. మెదక్ కేథడ్రల్ చర్చ్ లోని ముందస్తు ఏర్పాట్ల కోసం మెదక్ ఆర్డిఓ రమాదేవి, తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, చర్చ్ ప్రెసిడెంట్ శాంతయ్య, సెక్రెటరీ బోని తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రూట్ మ్యాప్,, పార్కింగ్, చర్చి ఆవరణలో ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చి నిర్వాహకులు, అధికారులతో చర్చించారు.

బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన నజీరుద్దీన్ ఆరోగ్యం బాగా లేనందున నిమ్స్ ఆసుపత్రిలో చికిత్సల నిమిత్తం రూ.2 లక్షలు, 50 వేలు ఎల్ఓసీ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారుతి, నసీరుద్దీన్, రవీందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీనివాస్, మహేష్, రాజేందర్ గౌడ్, పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు చేగుంట విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-చేగుంట



మెదక్ పట్టణంలోని మెదక్ స్టేడియంలో జరిగిన సీఎం కప్ పోటీలో చేగుంట మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చదువుతున్న విద్యార్థులు 200 మీటర్లు అథ్లెటిక్స్ రన్నింగ్‌లో మొదటి స్థానం గాయత్రి, 800 మీటర్లు అట్లాటిక్స్ రన్నింగ్ లో రెండో స్థానం అంకిత, సాధించిందని పిడి శారద తెలిపారు. ఈ సందర్భంగా చేగుంట ఎంఈఓ నీరజ, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

వివాహ వేడుకకు 50 కిలోల బియ్యం అందజేత

- మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్

నవతెలంగాణ-చేగుంట



చేగుంట పట్టణం నిరుపేద కుటుంబానికి చెందిన ఎండి మౌలానా, మనుమరాలు వివాహానికి మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్ తమా వంతుగా సహాయంగా గురువారం ఆ నిరుపేద కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేగుంట పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, మురారి రవి, ఎండి నజీర్, ఎండి షాదుల్లా, గుండవైన సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకం..

నవతెలంగాణ-గజ్వేల్



మాలలకు అన్యాయం చేస్తూ ఎస్సీ వర్గీకరణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని మాల మహానాడు జేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ మన్నే కృపానందం అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా హలోమాల చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీసులు మన్నె కృపానందమును ఇంటి వద్ద అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకొని ఉద్యోగాలు ఉపాధిలో పూర్తిగా అన్యాయం చేస్తున్నాయని ఆవేదన చెందారు. అన్ని వర్గాలకు సమ న్యాయం జరిగే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. అసెంబ్లీ ముట్టడినే పోలీసు అడ్డుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణతో దళితులకు ఒరిగింది ఏమీ లేదని అన్నారు.

విద్యావ్యవస్థ బలోపేతానికి పగడ్బందీగా చర్యలు

- కొల్చారం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్‌లో ఆకస్మిక సందర్శన
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-కొల్చారం, మెదక్

విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. అనంతరం పాఠశాల ఆవరణ, విద్యార్థుల మెనూ, డైనింగ్ హాల్ డార్మెంటరీ, స్టోర్ రూమ్ సంబంధిత వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాలయాలు పరిశుభ్రంగా ఉంచుతూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని విద్యార్థులు కలిగించి ఉత్తమ విద్యా బోధన అందించాలని, నూతన మెనూ సక్రమంగా అమలు చేయాలని సూచించారు. అలాగే మెనూ తయారు చేసే విధానంలో నైపుణ్యత సంపాదించుకునేలా వంట మాస్టర్లకు అవగాహన అవసమని, వంట వండడం వడ్డించడం అనే విధానాల్లో మార్పులు కనపడాలన్నారు. మెనూ అమలపరిచే విషయంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థినిలు ఉన్నత చదువులు చదివి రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్లు లేక సంక్షోభంలో విద్యార్థులు

- విద్యలో వెనుకబడ్డ నిజాంపేట మండల విద్యార్థులు
- గురుకుల పాఠశాల, మోడల్ స్కూలు, కస్తూర్బా హాస్టల్, కట్టించాలని మండల ప్రజల వేడుకోలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రాల్లో ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లు లేక విద్యార్థులు సంక్షోభంలో పడ్డారని మండలంలోని ప్రజలు పలువురు ఆరోపిస్తున్నారు. ప్రతి మండల కేంద్రంలో సంక్షేమ గురుకుల పాఠశాలలు నెలకొల్పాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ మండల కేంద్రంలో గురుకుల పాఠశాల, మోడల్ స్కూలు, కస్తూర్బా హాస్టల్, లేక విద్యార్థులు విద్యలో చాలా వెనుకబడి ఉన్నారని మండల ప్రజలు వాపోతున్నారు. గతంలో మండల కేంద్రంలో కస్తూర్బా హాస్టల్ మంజూరు అయ్యిందని హాస్టల్ నిర్మించడానికి అధికారులు స్థలాన్ని కూడా పరిశీలించారు. ఇప్పటివరకు కస్తూర్బా హాస్టల్ ముచ్చటనే మరిచినారు. గత పది ఏండ్ల నుంచి అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నప్పటికీ ఎవరూ పట్టించుకోలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో గురుకుల పాఠశాలలు సంక్షేమ హాస్టల్ మంజూరు చేసినట్లయితే మండలంలోని విద్యార్థులు ప్రతిభావంతులై ఉద్యోగాలలో స్థిరపడతారని పలువురు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడాది అవుతున్నప్పటికీ మండలంలో ఎలాంటి విద్యాసంస్థలు రాలేదని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు వెంటనే స్పందించి మండల కేంద్రంలో గురుకుల పాఠశాల, మోడల్ స్కూలు, కస్తూరిబా హాస్టల్, మంజూరు చేసేలా తగు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు వేడుకుంటున్నామన్నారు.

గురుకుల పాఠశాల, కస్తూర్బా హాస్టల్, మోడల్ స్కూల్ మంజూరు చేయాలి

-జాల పోచయ్య, నిజాంపేట నివాసి



మండల కేంద్రంలో ప్రభుత్వ గురుకుల పాఠశాలలు లేక విద్యార్థులు విద్యలో చాలా వెనుకబడి పోతున్నారని, నిజాంపేట మండలం ఏర్పడి దాదాపు 8 ఏండ్లు అవుతున్నప్పటికీ ఇప్పటికీ ఏ ఒక్క గురుకుల విద్యాసంస్థలు మంజూరు చేయలేదని గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోలేదని ప్రైవేటు పాఠశాలల్లో చదివించలేక కొంతమంది విద్యార్థులు మధ్యలోనే చదువులను ఆపేస్తున్నారని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు స్పందించి మండల కేంద్రంలో గురుకుల పాఠశాలలను, మోడల్ స్కూల్ కస్తూర్బా హాస్టల్, మంజూరు చేయాలని కోరుతున్నాను.

న్యూఢిల్లీలో చేంజ్ మేకర్స్ అవార్డు అందుకున్న మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-మెదక్ డెస్క్



న్యూఢిల్లీలో నిర్వహించిన చేంజ్ మేకర్స్ కంక్లేవ్ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి గురువారం చేంజ్ మేకర్స్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో మెరుగైన ప్రదర్శన చేసినందుకు గాను, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుకూలంగా స్వచ్ఛ కార్యక్రమాలు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన మున్సిపాలిటీలకు సీఎస్సీతో పాటు ఎంవో హెచ్‌యూఏ సంయుక్తంగా న్యూఢిల్లీలో డిసెంబర్ 19న సిల్వర్ హెూప్ హాల్లో చేంజ్ మేకర్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీత నరైన్ సీఎస్సీడైరెక్టర్ చేతులమీదుగా చేంజ్ మేకర్స్ అవార్డును మున్సిపాలిటీకి దక్కడంతో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి అవార్డును స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్‌తో పాటు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చింతల మధు ఉన్నారు. తూప్రాన్ మున్సిపాలిటీ చేంజ్ అవార్డు రావడంతో మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మున్సిపల్ పట్టణ ప్రజలు, హర్షం వ్యక్తం చేశారు.

జ్ఞానాన్ని పెంచేందుకు అధికారులు సహకరించాలి

- మెదక్ గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి



నవతెలంగాణ-కౌడపల్లి

గ్రంథాలలోకి వచ్చి పుస్తకాలు చదివే వారికి జ్ఞానాన్ని పెంచేందుకు అధికారులు సహకరించాలని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని గ్రంథాలయ సొంత భవనంలో కొనసాగుతున్న పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం సందర్శించారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయం శిథిలవస్థకు చేరుకుందని సొంత గ్రంథాలయ భవనంలో పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం కొనసాగుతుందని సబ్ డివిజన్ కార్యాలయం ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో వ్యవసాయ శాఖకు సంబంధించిన కార్యాలయం, గతంలో వీఆర్ఓలకు కేటాయించిన కార్యాలయాన్ని పరిశీలించారు. త్వరలో పంచాయతీరాజ్ శాఖకు మరొక భవనం కేటాయించిన తర్వాత ఆ కార్యాలయంలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తానని అన్నారు .తన హయాంలో అన్ని గ్రంథాలయాలను అన్ని సౌకర్యాలతో పాఠకులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్ మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కౌడ శ్రీనివాస్ గుప్తా, కురుమ లక్ష్మణ్ యాదవ్, సీనియర్ నాయకులు సయ్యద్ పాషా ,మాజీ సర్పంచులు శివ ఆంజనేయులు ,నర్సింగ్ రావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు ప్రతినిధుల ముందస్తు అరెస్టులు



నవతెలంగాణ-నంగునూరు

హలో మాల చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉన్నందున గురువారం మాల మహానాడు ప్రతినిధుల ముందస్తు అరెస్టులు చేశారు. తెల్లవారు జామున ముందస్తుగా అరెస్ట్ చేసి రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమ అరెస్ట్ పట్ల మాల మహానాడు తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు. మాలల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మాలల ఆత్మ గౌరవాన్ని కించపరిచే విధంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి మాలాలను చిన్నచూపు చూసే విదంగా మాట్లాడిన అటువంటి చర్యలకు పాల్పడిన ప్రభుత్వాన్ని అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. అరెస్టు ఐనా వారిలో జిల్లా కన్వీనర్ బాలపోచయ్య, నాయకులు అల్లిబిల్లి నర్సింగరావు, దాసరి రమేశ్, పులి రవి, జెల్ల మహేందర్,జాజాల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడిలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గ జాతీయ మాల మహానాడు నేతలను గురువారం హుస్నాబాద్ పోలీస్‌లు ముందస్తు అరెస్టు చేసి హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ని మానుకోవాలని, మా జనాభా ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల్లో మా వాటా మాకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ రాజ్యాంగ విరుద్ధమైన తీర్పును వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. రాజ్యాంగ వ్యతిరేక కార్యక్రమాలను మానుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి రాజ్యాన్ని రాజ్యాంగాన్ని రక్షించుకుంటామని పిలుపునిచ్చారు. అరెస్ట్ అయిన నాయకులు జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు, నియోజకవర్గ కన్వీనర్ ఆరె కిశోర్, నియోజకవర్గ మీడియా సెల్ ఇన్చార్జి జాల శ్రీనివాస్, జై భీమ్ సైనిక్ దళ్ హుస్నాబాద్ మండల అధ్యక్షులు దుంద్ర సుమన్, తదితరులున్నారు.



పశుపోషణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-టేక్మాల్



పశుపోషన్లో తగు జాగ్రత్తలు తీసుకుంటే అధిక లాభాలు ఉన్నాయని జిల్లా పశువు వైద్యాధికారి వెంకటయ్య అన్నారు. గురువారం కదులూర్ గ్రామంలో పాడి రైతులు తమ పశువుల పెంపకం ఘణాభివృద్ధి శిభిరంలో ఆయన మాట్లాడుతూ నూతన సాంకేతికతను తక్కువ ఖర్చుతో రైతు ముంగిట్లో చేర్చి 90 శాతం కచ్చితంగా అధిక పాల దిగుబడి సామర్థ్యం గల మేలు జాతి ఆడదూడలు పుట్టించి వాటి ద్వారా రైతులు ఆదాయం పెంపొందించడం, తక్కువ సమయంలో మేలు జాతి అభివృద్ధి చేయడం లింగ నిర్ధారిత వీర్య నాలిక వినియోగం వలన 90 శాతం కంటే ఎక్కువ మేలు జాతి ఆడ దూడలు పుట్టి మందలో ఆవులు గేదెల సంఖ్య గణనీయంగా పెరిగి రైతులకు పోషణ, లాభసాటి మారుతుంది. గేదెల్లో ముర్ర, ఆవుల్లో, సాయివాల్, గిర్ ,హెచ్ఎఫ్ ,జెర్సీ సంకరజాతి వీర్య నాలికలు అందుబాటులో ఉన్నాయని ఒక లింగ నిర్ధారణ వీర నాలిక ధర రూ.675 లు, సబ్సిడీ వాటా రైతు వాటా రూ.250లు, ఒక పశువు వరుసగా రెండుసార్లు లింగ నిర్ధారణ వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేసినప్పటికీ చూలు కట్టకపోతే రైతుకు రెండు సార్లు చెల్లించిన వాటా ధనం రూ.500లు, తిరిగి రైతు అకౌంట్లో తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ జమ చేస్తుంది. మొదటి కృత్రిమ గర్భధారణ విఫలమై రెండో కృత్రిమ గర్భధారణ ద్వారా మగ దూడ జన్మిస్తే రూ.250లు తిరిగి రైతుకు జమ చేయబడును. ఈ శిభిరంలో 29 పశువులకు గర్భస్థ పరీక్షలు 18 పశువులకు సాధారణ చికిత్సలు 4 పశువులకు కృత్రిమ గర్భధారణ 36 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్మల్ మండల పశు వైద్య అధికారి డాక్టర్ నాగరాజు, ముసపేట్ పశు వైద్య అధికారి డాక్టర్ నాగార్జున పట్టిల్, ఎలుపుగొండ పశు వైద్య అధికారి డాక్టర్ స్వామ్య జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ హనుమంతు సూపర్ వైజర్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది ఆనంద్ కుమార్ కృష్ణ, గోపాల మిత్రులు కే దేవరాజ్, డి.రవీందర్, ఎం దీపక్ కుమార్, గ్రామ సర్పంచ్.పి.యాదయ్య, పాడి రైతులు పాల్గొన్నారు.


జనసంచార ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-వెల్దుర్తి : నేను సైతం అనే ప్రోగ్రాంలో భాగంగా జలసంచార ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఏర్పాటు చేసిన వారే బాధ్యత వహించాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తూప్రాన్ డీఎస్పీ. వెంకట్ రెడ్డి, సీఐ.రంగాకృష్ణతో కలిసి తనిఖీ నిర్వహించారు. ఎస్సై రాజును కేసుల నమోదు వివరాలను అడిగి తెలుసు న్నారు. రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరా లను పరిశీలించారు. సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించరాదన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. నేను సైతం అనే ప్రోగ్రాం పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్ ప్రకారంగా వైన్స్ షాప్, కల్లు దుకాణం, సూపర్ మార్కెట్, బస్టాండ్, బ్యాంకుల, ఫంక్షన్ హాల్ వద్ద సీసీ కెమెరాలను లోపల బయట కూడా ప్రధాన రహదారి కనిపించే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా ప్రణాళిక తయారు చేస్తున్నామన్నారు. ఎవరైతే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారు వారే బాధ్యత వహించాలన్నారు. ఇలా బాధ్యతయుతంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తే ఎప్పుడైనా అనుకోని సంఘటనలు జరిగితే పోలీస్ సిబ్బంది. అప్రమత్తమై సీసీ ఫుటేజ్ ఆధారంగా దొంగలను పట్టుకునేందుకు సులువుగా ఉంటుందన్నారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శిథిలావస్థలో పోలీస్ స్టేషన్

- ప్రాణ భయంతో పండుకుంటున్న పోలీస్ సిబ్బంది
- పోలీసుల ప్రాణాలకే రక్షణ కరువు

నవతెలంగాణ-నిజాంపేట



ప్రతినిత్యం ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలుస్తూ గ్రామాల్లో ఎక్కడ ఎలాంటి గొడవలు అల్లర్లు జరిగినా తమ ప్రాణాలను లెక్కచేయకుండా అల్లర్లను సద్దుమనిపించేది పోలీసులే. అలాంటి రక్షక బట్టులకే రక్షణ కరువైంది. మెదక్ జిల్లా నిజాంపేట మండలం, మండలాల పునర్విభజనలో భాగంగా నూతనంగా నిజాంపేట మండలాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కానీ పక్కా భవనాలు లేక తాత్కాలికంగా పాత ప్రభుత్వ హైస్కూల్లో పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. నేడో రేపో కూలిపోయే పరిస్థితిలో భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. పోలీసులు నిద్రపోయినంక ఎప్పుడు కూలుతాయో ఏమో అని భయంతో, భయం భయంతో పండుకుంటున్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు పక్కాభవనాలు లేవని శిథిలావస్థలో ఉన్నాయని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసు సిబ్బంది మాత్రం గదులు ఎప్పుడు కులుతాయో ఏమో అనే భయంతో నిత్యం ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని పండుకుంటున్నారు. ఈ వర్షాకాలం వచ్చేసరికి మాత్రం పూర్తిగా కూలిపోయే ప్రమాదం ఉందని ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించ వస్తుందని ప్రభుత్వము అధికారులు స్పందించి వెంటనే పోలీస్ స్టేషన్ భవనాలను కట్టించాలని, లేదా వేరే భవనంలోకి మార్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను బాగుచేయించండి

- లింగోజీగూడ గ్రామస్తుల మొర

నవతెలంగాణ-శివ్వంపేట



గ్రామంలో చెత్తను సేకరించేందుకు ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ ట్రాక్టర్ చెడిపోయి వారం రోజులవుతున్న గాని పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడం లేదని, మండల అధికారులు చొరవ తీసుకుని లింగోజీగూడ గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను వెంటనే బాగుచేయించాలని గురువారం లింగోజీగూడ గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. గత వారం రోజులుగా ఇండ్లలో చెత్త సేకరించకపోవడంతో గ్రామంలో పరిశుభ్రత లోపించి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వాపోయారు. గ్రామపంచాయతీ సిబ్బంది మురుగు కాలువల నుంచి తీసిన వ్యర్థలన్ని ట్రాక్టర్ ద్వారా సేకరించకపోవడంతో అదంతా కూడ మళ్లీ మురుగు కాలువలలోకే చేరిపోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శికి చెత్త విషయం, ట్రాక్టర్ విషయం చెప్పిన గాని పట్టించుకోవడం లేదని గ్రామస్తులు మండిపడ్డారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి తక్షణమే గ్రామ పంచాయతీ ట్రాక్టర్ బాగుచేయించి గ్రామంలోని ఇండ్ల చెత్తను సేకరించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

కొర్వి కృష్ణస్వామికి ముదిరాజ్‌ల ఘన నివాళులు

నవతెలంగాణ-నార్సింగి



ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధుడు, ముదిరాజ్ సంఘపు వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ 57వ వర్ధంతి నిర్వహించారు. సందర్భంగా మండల కేంద్రంలోని సుభాష్ చౌరస్తా వద్ద నార్సింగి పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొండ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొర్వి కృష్ణ స్వామి సేవ సమితి దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి పున్న రమేష్, పట్టణ కోశాధికారి కండ్లకోయ యాదగిరి మాట్లాడుతూ 1933 నుంచి 25 ఏండ్ల పాటు హైదరాబాద్ నగర పాలక సంస్థలో చుడీ బజార్ ప్రాంతానికి మున్సిపల్ కౌన్సిలర్‌గా పని చేశాడని, 1940, 1955 లలో డిప్యూటీ మేయర్ గా, 1957 నుంచి 1958 వరకు హైదరాబాదు నాలుగో మేయరుగా సేవలు అందించారని అన్నారు. మేయరు గా ఉన్న కాలంలో హైదరాబాదు కు మాస్టర్ ప్లాన్ రూపొందించి నగరంపై చెరగని ముద్ర వేశాడని అన్నారు. రచయితగా, సాహితీ వేత్త గానే కాకుండా పాత్రికేయుడిగా కూడా ఆయన సేవలు అందించారని, సామాజిక రుగ్మతల పై అనేక పుస్తకాలు రాశారని, పిక్టోరియల్ ఆఫ్ హైదరాబాద్ ఆయన రచించిన ప్రసిద్ధ గ్రంథం అని అన్నారు. ముదిరాజ్ కులస్థుల ను ఏకతాటి పై తెచ్చిన ఘనుడని, ముదిరాజుల హక్కుల సాధనే ఆయన లక్ష్యంగా సాగరని అన్నారు. ఆయన ఆశయాలను భావి తరాలకు అందించడం ప్రతి ఒక్కరి విధి అని, ఆయన ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జెట్టి స్వామి, గుర్రాల స్వామి, గుర్రాల మధు,గుర్రాల సుధాకర్, కుక్కల రాజు తదితరులు పాల్గొన్నారు

అక్రమ అరెస్టులు సరికాదు

నవతెలంగాణ-మిరుదొడ్డి

జాతీయ మాల మహానాడు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుతో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ బయలుదేరుతున్న మాలలని ముందస్తుగా హలో మాల చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మెన్ ర్యాకము శ్రీరాములు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ ఆలోచన వీడని యెడల అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం జరుగుతుందని జంకిన ప్రభుత్వం అందుకే తెల్లవారు జాము నాలుగు గంటల నుండే అక్రమా అరెస్టులకు చేశారు. ఎస్సీ వర్గీకరణ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకొని యెడల ఉద్యమం మరింత తీవ్రతం చేస్తామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి డిమాండ్ చేస్తున్నాం అన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మండల యాదగిరి, జిల్లా నాయకులు ధర్మారం బుచ్చయ్య చంద్ర సాగర్ కూతురు కుమారస్వామి నియో జకవర్గ కన్వీనర్ జీడిపల్లి లక్ష్మణ్, జీడిపల్లి రమేష్, బోరెం రాజేశ్వర్, కమటం సామి, చౌడం జీవన్ కమటం స్వామిను ముందస్తు అరెస్టు అక్బర్ పేట భూం పల్లి స్టేషన్లో అరెస్టు చేశారు.

మండల అధ్యక్షుడు దార స్వామి, చంద్రంలు

మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడిలో భాగంగా మిడిదొడ్డి మండల జాతీయ మాల మహానాడు నేతలను ముందస్తు అరెస్టు చేసి మీరుదొడ్డి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మీరుదొడ్డి మాల మహానాడు మండల అధ్యక్షుడు దార స్వామి, చంద్రంలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ని మానుకోవాలని, మా జనాభా ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో మా వాటా మాకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వర్గీకరణకు అనుకూలమని ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, దీనిపై గురువారం మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, ముందస్తుగా జిల్లా నాయకులను అరెస్ట్ చేసారని తెలిపారు. ఈ అరెస్ట్ అయిన నాయకులలో జాతీయ మాల మహానాడు మిడిదొడ్డి మండల అధ్యక్షుడు దార సామి, జిల్లా కార్యాలయం కార్యదర్శి మద్దెల చంద్రం, మండల నాయకులు కరికే ప్రభాకర్, కరికే పరశురాములు, దార కిషన్ ఉన్నారు.

మహిళలు రక్షణగా లీగల్ సర్వీస్ అథారిటీ



- పాల్గొన్న జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రెటరీ స్వాతి రెడ్డి

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

సమాజంలో హింసలకు, గృహహింసలకు, లైంగిక వేధింపులు గురయ్యే పేదలకు సేవ చేసేందుకోసమే లీగల్ సర్వీసెస్ ఆథారిటి ఉందని జిల్లా లీగల్ సర్వీసెస్ ఆథారిటీ కార్యదర్శి స్వాతిరెడ్డి సూచించారు. గురువారం మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో లైంగిక వేదింపులు, గృహహింసల చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. లైంగికంగా వేధింపులకు గురి చేస్తే ఎలాంటి అధైర్య పడకుండా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎవరైనా హింసలకు గురి చేసిన చట్టరిత్యా చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. లీగల్ సర్విసెస్ ఆథారిటి టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చున్నారు. అంతకుముందు ఏసిపి మధు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలను గూర్చి తెలుసుకోవాలన్నారు. సీఐ శ్రీను మాట్లాడుతూ సమాజంలో మహిళలపై ఎక్కడ ఎలాంటి అరాచకాలు జరిగిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అపూర్వ రెడ్డి, కార్యదర్శి స్పెషల్ అధికారి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వరి కొయ్యలు కాల్చడం వల్ల భూసారానికి ముప్పు



- ములుగు ఏడీఏ అనిల్ కుమార్

నవతెలంగాణ-మర్కుక్

వరి కొయ్యలను కాల్చడం వల్ల భూసారానికి ముప్పు వాటిల్లుతుందని, పొలంలో కలియదున్నితే భూసారం పెంపొందుతుందని ములుగు డివిజన్ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్ సూచించారు. గురువారం మండలంలోని ఎర్రవల్లిలో రైతు సోమయ్య పొలంలో వరి కొయ్యలను కాల్చడాన్ని చూచి రైతకు వరి కొయ్యలను కాల్చరాదని పలు సలహాలను సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నత్రజని, ఫాస్పరస్ పోషకాలు తగ్గుతాయని, మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోతాయని వివరించారు. కొయ్యలు నేలలో కలియదునుతే కార్బన్ శాతం పెరుగుతుందని చెప్పారు. దుక్కి దున్నే సమయంలో ఎకరానికి 50 కిలోల సింగిల్ సూపర్ పాస్పేట్ చల్లితే రెండు వారాల్లో అవశేషాలు ముగిగిపోయి పోషకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణువర్ధన్, రైతులు సోమయ్య, శ్రీకాంత్, తదితరులున్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు



నవతెలంగాణ-మద్దూరు

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని కాంగ్రెస్ మండల నాయకులు గుండెగోని మల్లేశం గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని వల్లంపట్ల గ్రామంలో ఇంటింటి ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని, ఎవరు అధైర్య పడవద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిరణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు వేల్పుల ప్రకాశం, నాయకులు నారదశ సత్తయ్య, బిక్షపతి, రఘుపతి, సాయి రెడ్డి, బొడ్డు రవి, సురేష్, తదితరులున్నారు.

చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని ఎంఆర్ఓకు వినతి పత్రం



నవతెలంగాణ-మద్దూరు

చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని కోరుతూ మద్దూరు తహసీల్దార్ (ఎంఆర్ఓ) రహీం కు వల్లంపట్ల కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వేల్పుల ప్రకాశం, మండల నాయకులు గుండెగోని మల్లేశం గౌడ్, బొడ్డు రవి,లింగం, సత్తయ్య, కుమార్, రవి, తదితరులున్నారు

బయోలాజికల్ సైన్స్ ఫోరం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-సిద్ధిపేట

సిద్దిపేట జిల్లా జీవశాస్త్ర ఉపాధ్యాయుల సమావేశం జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక టీటీసీ భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులుగా చామకూర అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కామసముద్రం నాగరాజు, ఆర్థిక కార్యదర్శిగా లింగ శ్రీనివాస్, స్టేట్ కౌన్సిలర్స్‌గా శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, మాధవి, ఉపాధ్యక్షులు, సెక్రెటరీస్, కార్యవర్గ సభ్యులందరినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కల్లెపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జీవశాస్త్రాన్ని 100 మార్కులకు పెంచాలని, ఆరు, ఏడో తరగతిలో సైన్సును జీవశాస్త్రం, భౌతిక శాస్త్రముగా వేరు చేయాలని కోరారు.


కార్యాలయ విధులపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు గజ్వేల్ తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రవణ్ కుమార్, సిబ్బంది కార్యాలయ విధుల గురించి గురువారం అవగాహన కల్పించారు. తహసిల్దార్ కార్యాలయంలో రికార్డుల నిర్వహణ, దరఖాస్తుల స్వీకరణ, రికార్డుల కంప్యూటరీకరణ తదితర అంశాల గురించి క్షుణ్ణంగా వివరించారు. తమకు కార్యాలయ నిర్వహణపై అవగాహన కల్పించినందుకు విద్యార్థులు తహసీల్దార్ శ్రవణ్ ను శాలువా, స్వయంగా తయారు చేసిన పూల బొకేలతో సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, సిబ్బంది, కళాశాల లెక్చరర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-మర్కుక్

సీఎం సహాయ నిధి పేదలకు వరం లాటిదని నర్సన్నపేట కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు వూడేం తిరుపతి రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నర్సన్నపేట గ్రామానికి చెందిన వై. మమతకు రూ.39 వేల సీఎం సహాయనిధి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయమ మాట్లడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల సంక్షేమ లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా నెరవేరుస్తూ ప్రజా మన్ననలు పొందుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నారం రెడ్డి, యువకులు నరేష్, గ్రామస్తులు తదితరులున్నారు.



నవతెలంగాణ-జగదేవపూర్

మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన ముక్కర రవి అనారోగ్యంతో హాస్పిటల్‌లో చేరగా అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు కాగా నిమిత్తం కొండపోచమ్మ మాజీ చైర్మెన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా గజ్వేల్ ఎమ్మెల్యే మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చొరవతో సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తూ చేసుకోగా సీఎం ఆర్ఎఫ్ మంజూరు చేయడం జరిగిందన్నారు. లబ్దిదారులని రవి కుటుంబానికి రూ. 19,000 చెక్కును రాచమల్ల ఉపేందర్ రెడ్డి చేతులు మీదుగా అందజేశారు. వీరి తోపాటుగా మాజీ ఉప సర్పంచ్‌లు యాట మల్లయ్య, జూపల్లి భాస్కర్ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి మధు ముక్కెర సునీత తదితరులున్నారు.

ఆదర్శ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని అక్కెన పల్లి ఆదర్శ పాఠశాలలో గురువారం ఘనంగా స్వపరి పాలన దినోత్సవం చేసుకున్నారు. పై తరగతి చదువుతున్న విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. కళాశాల ప్రిన్సిపాల్ జానయ్య, అధ్యాపక బృందం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా తేజేస్, వైస్ ప్రిన్సిపాల్‌గా రామ్ చరణ్, జిల్లా కలెక్టర్‌గా శ్రీనాథ్, ఆదర్శ పాఠశాలల అడిషనల్ డైరెక్టర్ గా ప్రణిత, డీఈఓ గా సంజన, ఎంఈఓగా అర్షద్ మరి కొంత మంది ఉపాధ్యాయులు గా వ్యవహరించారు. భోదనలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేసి అభినందించారు.

జిల్లా స్థాయి వాలీబాల్‌లో నంగునూరు రెండో స్థానం

నవతెలంగాణ-నంగునూరు

సీఎం కప్ 2024లో నంగునూరు మండల వాలీబాల్ టీం జిల్లా స్థాయి ఫైనల్‌లో రెండో స్థానంలో నిలిచిందని ఎంపీడీఓ బి.లక్ష్మప్ప తెలిపారు. కప్ పొందిన విజేతలను నంగునూరు మండలంలోని వ్యాయమ ఉపాధ్యాయులను, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

కురుమల ధర్నాకు తరలి వెళ్లిన కురుమలు



నవతెలంగాణ-మద్దూరు

కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలకు రూ.2 లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ పథకాన్ని చేపట్టాలని, పెంపకందారుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇంద్ర పార్క్ వద్ద జరిగే ధర్నాకు మద్దూరు కురుమలు భారీగా తరలి వెళ్లారు . ఈ సందర్భంగా గొర్రెల మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆలేటి యాదగిరి, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఇరుమల్ల ప్రశాంత్ నాయకులు అల్ల మల్లయ్య ఇరుమల్ల మల్లేశం, అల్ల మల్లయ్య,ఇరుమల్ల ఐలయ్య , ఇరుమల్ల కుమార్, అల్ల కిష్టయ్య , ఇరుమల్ల పర్శరాం, బియ్యా శ్రీరాములు, మహేష్, కర్ణకర్ , శ్రీకాంత్ అల్ల శ్రీశైలం,ఓజయ్య , అల ఐలయ్య తదితరులు ఉన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ (ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-గజ్వేల్

సీపీఐ (ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలు ఉమ్మడి మెదక్ జిల్లా సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుంచి 28 వరకు మహాసభలు విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. గజ్వేల్ పట్టణంలోని సీపీఐ (ఎం) కార్యాలయంలో రాష్ట్ర మహాసభల కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ (ఎం) కార్మికులు ఉద్యోగులు రైతుల వ్యవసాయ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నదన్నారు. ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతతత్వ విచ్ఛిన్న కర విధానాలు అమలు జరుపుతూ ప్రజల ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తూ పాలన నిర్వహిస్తున్నదని విమర్శించారు. భారత రాజ్యాంగం,ప్రజాస్వామ్యం లౌకికవాదం, సార్వభౌమత్వంపై దాడి చేస్తున్నదని అన్నారు. కార్మి కుల చట్టాలు రద్దు చేసిందని, యజమానియాలకు అనుగుణంగా నాలుగు రూల్స్ ఫ్రేమ్ చేసిందన్నారు. రాష్ట్ర మహాసభల్లో ప్రజా సమస్యలు, ప్రజలపై భారాలు కార్మిక, ఉద్యోగ, రైతాంగ, యువకులు, మహిళలు, దళితుల గిరిజనుల సమస్యలపై చర్చ చేయడం జరుగుతుంది అని ముఖ్య అతిథిగా కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్, కేంద్ర నాయకులు, రాష్ట్ర నాయకులు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతినిధులు పాల్గొంటారని మహాసభలను విజయవంతం చేయాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) నాయకులు బండ్ల స్వామి, రంగారెడ్డి, వెంకటాచారి పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎం) నాయకుడు జి.శివరాజ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

గత ఖరీఫ్ సీజన్‌లో పంట నమోదు ప్రక్రియలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ఏఓ ,ఏఈఓ లు పూర్తిగా విఫలమయ్యారని, రైతుల పనుల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) నాయకుడు జి. శివరాజ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికారులు క్షేత్ర స్థాయిలో వెళ్ళక గ్రామపంచాయతీలోనో, రైతు వేదికల వద్ద ఉండి ఏదోఒక పార్టీ నాయకుడినో అడిగి పంటల నమోదు నామమాత్రంగా చేశారన్నారు. దీంతో పంట అమ్ముకునే సమయంలో పంటల ఆన్లైన్ నమోదు కాక సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులు హరిగోస పడుతున్నా రన్నారు. ఆన్లైన్‌లో పేరు నమోదు లేని రైతులు ఏఈఓ లకు ఫోన్ చేస్తే లిఫ్ట్ చెయడం లేదన్నారు. టార్గెట్ పూర్తి అయిందని రకరకాల సాకులు తో ఏఈఓ, ఏఓ లు రైతులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నా వ్యవసాయ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారుల తీరు మరకపోతే ఏడీ కార్యాలయం ముందు రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఆయిల్ పామ్ పంటలను రైతులు సాగు చేయాలి

- వ్యవసాధికారి మల్లేష్



నవతెలంగాణ-మిరుదొడ్డి

అధిక లాభాలు వచ్చే ఆయిల్ పామ్ పంటలను రైతులు సాగు చేయాలని వ్యవసాధికారి మల్లేష్ సూచించారు. మండలంలోని చెప్యాల గ్రామంలో ఆయిల్ పామ్ సాగు చేసిన పంటలను ఉద్యానవన శాఖ, ఆయిల్ ఫెడ్ శాఖల అధికారులతో ఆయన కలిసి పరిశీలించడంతో పాటు రైతులకు సలహాలు, సూచనలు తెలియజేశారు. రైతులు కేవలం వరి పంట వైపే కాకుండా ఆరు తడి పంటలను సాగు చేయాలన్నారు. ఆయిల్ పామ్ పంటను సాగు చేసేందుకు ప్రభుత్వం సబ్సిడీపై మొక్కలతోపాటు డ్రిప్పు పరికరాలను అందజేస్తుందన్నారు. ప్రతి రైతు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి పంటలను సాగు చేసి, ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు చేసిన మూడు ఏండ్లు వరకు అంతర పంటలు వేసుకోవచ్చు అని సూచించారు. రైతులు ఇప్పటికైనా ఆయిల్ పామ్ పంటలు సాగు చేసుకోవడానికి ముందుకు రావాలని కోరారు. ఉద్యాన శాఖ అధికారి రమేష్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రశాంత్ పలువురు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



నవతెలంగాణ-నంగునూరు

గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు జీఓ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నంగునూరు మండల కార్యదర్శి చిట్యాల కనకయ్య డిమాండ్ చేశారు. కార్మికులను ముందస్తుగానే అరెస్టులు చేయడం జరిగిందని పేర్కొన్నారు. దానికి నిరసనగా రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు 18, 19 న బ్లాక్ డే నిర్వహించడం జరిగిందని తెలిపారు. గురువారం నంగునూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయాలని కోరుతూ నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిచో ఈ నెల 28,29 తేదిల్లో రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు టోకెన్ సమ్మె చేయడం జరుగుతుందని చెప్పారు. మల్టిపర్స్ విధానం రద్దు చేయాలని, జీఓ 51 ను సవరించాలని అన్నారు. లేనిచో జేఏసీ ఆధ్వర్యంలో జనవరి మొదటి వారంలో ఏ క్షణమైనా నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవులపల్లి రాజమౌళి, ప్రధాన కార్యదర్శి చిట్యాల కనకయ్య, కార్యదర్శి బిళ్ళం బాలయ్య, ఉపాధ్యక్షురాలు జీడి కంటి కనకవ్వ, మండల కమిటీ సభ్యులు పరశురాములు, సుధాకర్, పిడిశెట్టి లక్ష్మి తదితరుల పాల్గొన్నారు.

వచ్చే నెలలో తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్

- తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురువారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

వచ్చే నెలలో తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురువారెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ 2025 క్రీడలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాదుతో సహా 32 జిల్లాలోని ఈసారి గోల్డ్ కప్ పేరుతో క్రికెట్ సంబరాలు నిర్వహిస్తామన్నారు. నమోదు చేసుకున్న 32 జట్లకు మాత్రమే అవకాశం కల్పిస్తామని అన్నారు. లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహించే టోర్నీలో టాలెంట్ సెర్చ్‌ను సైతం చేపట్టినట్లు తెలిపారు. విజేతలకు రూ.50 వేలు నగదు బహుమతి, రన్నర్ ఆఫ్ జట్టుకు రూ.25 వేలు నగదు బహుమతి రూపంలో అందిస్తామన్నారు. టోర్నీ నిర్వాహణ కోసం తెలంగాణ క్రికెట్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిజామాబాద్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో రెండు మూడు మైదానాలను పరిశీలించినట్లు పేర్కొన్నారు. వందలాది సంఖ్యలో ఎంట్రీలు వచ్చే అవకాశం ఉన్నందున నిర్వహణ కమిటీ నిబంధన మేరకు కొంత ఎంట్రీ ఫీజులు నిర్ణయించామన్నారు. తెలంగాణ ప్రాంతంలో క్రికెట్ క్రీడాకారులను పెంపొందించేందుకు ప్రోత్సహించేందుకు తమ వంతు కృషి జరుగుతుందని చెప్పారు. క్రికెట్ క్రీడాకారులు ఉన్నప్పటికీ వారిని బయటకు తీసుకువచ్చి ప్రోత్సహించాలని లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం అన్నారు. ఈ అవకాశాన్ని నిజామాబాద్ జిల్లా క్రికెట్ అభిమానులు, క్రికెట్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-చేర్యాల

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైదరాబాద్‌లో గురువారం చేర్యాల ప్రాంత కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని అసెంబ్లీ సాక్షిగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మనవి చేసి ఒప్పించి రెవెన్యూ డివిజన్ కోసం అడుగులు వేస్తున్న సందర్భంగా మంత్రి వెంకట రెడ్డి ని చేర్యాల ప్రాంత ప్రజల తరఫున సత్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ కాటం మల్లేశం మున్సిపల్ కౌన్సిలర్ చెవిటి లింగం, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి. కాజా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఒగ్గు మల్లేశం, బుట్టి యాదగిరి, తాటిపాముల పరశురాములు, ఎర్ర మైస గల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించాలి



నవతెలంగాణ-కొండపాక

విద్యార్థులో పఠనాసక్తిని పెంపొందించేలా బోధన సాగాలని కుకునూరు పల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు.కుకునూరుపల్లి మండలంలోని మంగోల్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. నాణ్యతతో మధ్యాహ్న భోజనాన్ని నిర్వహించాలని నిర్వాహకులకు తెలిపారు. అలాగే ఉన్నత పాఠశాలలో జరుగుతున్న యూనిట్ టెస్ట్ పరీక్షలను పరిశీలించారు. విద్యార్థులు అంశాల్లో ప్రావీణ్యం పొందేలా కృత్యాధార బోధన చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉన్నారు

అంబేద్కర్ పట్ల కేంద్రమంత్రి వ్యాఖ్యలు హేయనీయం

- దేశ ప్రజలకు మంత్రి అమిత్‌షా క్షమాపణ చెప్పాలి
- కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం రమేష్
- కేవీపీఎస్ ఆధ్వర్యంలో మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-చేర్యాల

బీజేపీ కేంద్రమంత్రి అమిత్‌షా బుధవారం పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ పట్ల చులకనగా మాట్లాడడం హేయమైన చర్య అని కేవీపీఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం రమేష్ అన్నారు. అంబేద్కర్ పట్ల మంత్రి చులకనగా మాట్లాడుతూ అవమానించిన దానికి నిరసనగా గురువారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రం తోపాటు గుర్జకుంట గ్రామంలో మంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్‌ను అవమానిస్తే భారత రాజ్యాంగాన్ని అవమానించినట్టే అని, భారత రాజ్యాంగాన్ని అవమానిస్తే ఈ దేశ ప్రజలను అవమానించినట్టే అని అన్నారు. ఈరోజు అమిత్ షా పార్లమెంటులో ఉండడానికి, తనకు నచ్చిన మతం గురించి మాట్లాడడానికి స్వేచ్ఛనిచ్చింది అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే ఆర్టికల్ 25 అని గుర్తు చేశారు. వెంటనే అమిత్‌షా తన పదవికి రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ముస్త్యాల ప్రభాకర్, నాయకులు బోయిని మల్లేశం, మల్కని ఎల్లయ్య, ఎర్ర బోసు అశోక్, దర్శనం ప్రశాంత్, దర్శనం రాజేష్, సుంచు కరుణాకర్, దర్శనం మున్న తదితరులు పాల్గొన్నారు.

ఎడ్యుకేషన్ హబ్‌లో సిబ్బందిని నియమించండి

- కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన ప్రిన్సిపాల్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లోనిఎడ్యుకేషన్ అబ్బులో సిబ్బంది, వాచ్మెన్లు లేరని వెంటనే నియమించాలని విజ్ఞప్తి చేసినట్లు ప్రిన్సిపాల్ అంజుమ్ అన్నారు. గజ్వేల్ బాలుర ఎడ్యుకేషనల్ హబ్‌లోని సమస్యల గురించి సిద్దిపేటలోని కలెక్టర్‌ని కలిసి సమస్యలను వివరించి వినతిపత్రం ఇచ్చారు. ఎడ్యుకేషన్ హబ్ పరిధిలో ముఖ్యంగా నలుగురు వాచ్మెన్లు కావాలని, ప్రత్యేకించి హబ్‌లోని అన్ని సంస్థలకు బోరువెల్స్ వేయాలని, స్ట్రీట్ లైటింగ్ ఫెసిలిటీ కల్పించాలని, అసంపూర్ణంగా ఉన్న ఆడిటోరియంని పూర్తి చేయాలని కోరినట్లు చెప్పారు. కాంపౌండ్ వాల్ ఎత్తును పెంచాలని, సరియైన డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. హాస్టల్ విద్యార్థుల సీట్లు పెంచుమని, హబ్‌లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని రోజువారి పోలీస్ పెట్రోలింగ్ చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజు మ్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు , ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గౌడ్, తదితరులు కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని వారు వివరించారు.

మున్సిపల్ చైర్మెన్,కమిషనర్‌లకు

గజ్వేల్ పట్టణంలో ఉన్న ఎడ్యుకేషన్ హబ్‌లో నెలగొన్న సమస్యలను పరిష్కరించాలని గజ్వేల్ మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నరసయ్యకు వివిధ కళాశాలల ప్రిన్సిపాల్లు నిఖిత్ అంజుమ్, కృష్ణారావు, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కవిత, దేవదాసు, కనకయ్య, ప్రవీణ్‌లు కలిసి వినతి పత్రాలు అందించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఇరువురు కలిసి అనేక సమస్యలను వారి దృష్టికి తీసుకుపోయారు. దీనిపై సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

డిమాండ్ల సాధన కోసం పోరాటం చేస్తాం

- డీఎస్పీ జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహారాజ్



నవతెలంగాణ-సిద్ధిపేట

సిద్దిపేట జిల్లా కేంద్రంలో గత రెండు రోజులుగా చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను ప్రభుత్వం భగ్నం చేసిన తర్వాత, పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సదన్ మహారాజ్ మాట్లాడుతూ ప్రజలందరికీ ఉచిత నాణ్యమైన కార్పొరేట్ స్థాయి విద్య, ఉచిత నాణ్యమైన వైద్యం, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపాధి, కుటుంబానికి సాగు యోగ్యం కలిగిన ఒక ఎకరం భూమి, కుటుంబానికి నాలుగు గదుల ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం ఆమరణ నిరాహారదీక్ష చేస్తుంటే ప్రభుత్వం అర్ధరాత్రి పూట భగ్నం చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. దీక్షను భగ్నం చేసినా కూడా ధర్మ సమాజ్ పార్టీ ఈ అయిదు డిమాండ్లు సాధించే వరకు అనేక రూపాల్లో పోరాటం చేస్తూనే ఉంటుంది అని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి. బి. రాజు, జిల్లా నాయకులు చెంచల ఎల్లన్న, కట్ల అంజిబాబు, వొద్దిరాల సతీష్ లు పాల్గొన్నారు.

నిరాధారమైన పుకార్లు నమ్మొద్దు

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో



నవతెలంగాణ-చేర్యాల

నిరాధారమైన పుకార్లను నమ్మవద్దని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో అన్నారు. మండల పరిధిలోని ముస్త్యాల గ్రామ పోస్ట్ ఆఫీస్ ను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారనే ప్రచారం గ్రామ సోషల్ మీడియా గ్రూపులలో వైరల్ అవుతున్న అంశంపై గురువారం ముస్త్యాల గ్రామ పోస్ట్మాస్టర్ ఉమగొని సత్తయ్య కు సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం పోస్ట్ ఆఫీస్ లోని వివరాలను, సమాచారాన్ని ముస్త్యాల పోస్ట్ ఆఫీస్ ను తరిగొప్పుల మండల కేంద్రానికి మార్చబోతున్నారని ప్రచారం జరుగుతున్న దానిపై పై అధికారుల ఉత్తర్వులు ఏమైనా ఉంటే ఆ కాపీలను ఇవ్వాలని సీపీఐ(ఎం) నాయ కులు కొంగరి వెంకట మావో, ఎండి ఎజాస్, గుండ్ర రవీం దర్, కెంచు కృష్ణ కోరినట్లు వెంకట మావో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతానికి ఎలాంటి ఉత్తర్వులు రాలేదని పోస్ట్మాస్టర్ తెలిపినట్లు పేర్కొన్నారు. ఉత్తర్వులు ఉంటే గ్రామ వాట్సాప్ గ్రూపు ల్లో పెట్టాలని, అనవసరపు అనుమానాలతో తమకు తాము గా ఊహిం చుకొని గ్రామ ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇవ్వకూడ దన్నారు. పోస్ట్ ఆఫీస్‌ను తరిగొప్పులకు తరలించాలనే ఆలోచన ఏమైనా ఉంటే ఈ ఆలోచనను విరమిం చుకోవాలని పోస్టల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల ర్యాలీ



నవతెలంగాణ-సిద్ధిపేట

సమగ్ర శిక్షా ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల మంది సమగ్ర శిక్షా ఉద్యోగులు దాదాపు 12 ఏండ్లు నుంచి తక్కువ వేతనానికి, ఎక్కువ పని చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో తాము సమ్మె చేస్తుంటే తమకు మద్దతుగా ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను గుర్తుతెచ్చుకొని, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. సమస్యలు పరిష్కరించాలని నిరసన చేస్తున్నప్పటికీ ఏ ప్రభుత్వ అధికారి కానీ, ప్రజా ప్రతినిధులు కానీ తమకు మద్దతు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. విద్యాశాఖలో కీలకంగా పనిచేస్తున్న తమకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని, సమస్యలు పరిష్కరించాలని కోరారు. వారు చేస్తున్న ర్యాలీకి యుఎస్ఎఫ్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షణ ఉద్యోగులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా సాగుతున్న ఫుడ్ బిజినెస్

- హెూటళ్లలో కనీస నాణ్యత ప్రమాణాలు కరువు
- నెలల తరబడి హెూటళ్లను తనిఖీ చేయని అధికారులు
- అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

నవతెలంగాణ-చేర్యాల

ప్రస్తుత యుగం కల్తీ యుగంగా మారుతుంది. త్రాగే నీరు మొదలు తినే ఆహారం వరకు అన్నీ కల్తీగా మారుతున్నాయి. ఇటువంటి కల్తీ ప్రపంచంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ లోపంతో రోజురోజుకు ఫుడ్ బిజినెస్ చేసే వారి సంఖ్య పెరుగుతూ పోతుంది. ఒకవైపు రాష్ట్రంలో హెూటళ్లలో ఆహార పదార్థాల తయారీలో కనీస నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడంతో కల్తీ ఆహారం తిని ప్రజలు అస్వస్థతకు గురైన ఘటనలు వరుసగా వెలుగులోకి వస్తున్నాయి. సిద్దిపేట జిల్లా చేర్యాల ప్రాంతంలో యథేచ్ఛగా కొత్త కొత్త హెూటళ్ళు వెలుస్తున్నప్పటికి ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ లోపంతో హెూటల్ యాజమానులు కనీస నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ప్రజలకు ఆహారాన్ని అందిస్తున్నారు. వందల రూపాయలు వెచ్చించి హెూటళ్లలో ఆహార పదార్థాలు తిని పలువురు అస్వస్థతకు గురై ఆసుపత్రుల పాలైన ఘటనలు కూడా లేకపోలేదు. మరోవైపు హెూటళ్లలో నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను కాకుండా ఇంటి అవసరాలకు వినియోగించే సిలిండర్లను వినియోగిస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. ఇలా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ కనీస నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ప్రజలకు కల్తీ ఆహారాన్ని అందిస్తున్న హెూటళ్లను అధికారులు తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మరోవైపు చేర్యాల పట్టణంలో ఇటీవల మున్సిపల్ అధికారులు ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ వసూళ్లలో భాగంగా ఒక హెూటల్లో తనిఖీ చేయగా ఆ హెూటల్లోని ఫ్రిజ్ లో కుళ్లిపోయిన చికెన్, ఇతర పదార్థాలు లభ్యమైనప్పటికి అధికారులు విషయాన్ని గోప్యంగా ఉంచడంతో పాటు ఆ హెూటల్ పై కనీస చర్యలు తీసుకోలేదని పలువురు చర్చించుకుంటున్నారు. కుళ్లిన ఆహార పదార్థాల లభ్యమైన విషయాన్ని గోప్యంగా ఉంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు దొరికినట్లు చూపి జరిమానా విధించారని అధికారుల తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే చేర్యాల ప్రాంతంలోని కిరాణ దుకాణాలు, సూపర్ మార్కెట్లలో సైతం కాలం చెల్లిన సరుకులను తక్కువ ధరల పేరుతో ప్రజలకు అమ్ముతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న హెూటళ్ళు, రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆపదలో ఆదుకోవడమే నిజమైన స్నేహం



నవతెలంగాణ-రాయపోల్

స్నేహితులు ఆపదలో ఉంటే ఆదుకోవడమే నిజమైన స్నేహానికి అర్థమని నిరూపించారు ప్రజ్ఞాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001- 2002 బ్యాచ్ పదో తరగతి స్నేహితులు. తమ స్నేహితురాలు బాల్ లక్ష్మి భర్త ఎర్రుల నర్సింలు ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకుని బాల్ లక్ష్మి కి చేదోడు వాదోడుగా నిలవాలని స్నేహితులందరూ కలసి గురువారం మండలంలోని ఎల్కల్ గ్రామంలో వారి కుటుంబాన్ని పరామర్శించి అత్యవసర సరుకులు, ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బాల లక్ష్మి స్నేహితులు మాట్లాడుతూ బాల్ లక్ష్మి భర్త అకాల మరణం చాలా బాధాకరమని వారిద్దరి పిల్లలకు తండ్రి లేని లోటు తీర్చలేమన్నారు. ఇట్టి విషయం తెలుసుకుని అండగా నిలవాలని 5 లీ. మంచి నూనె, 50 కిలోల బియ్యం, రూ.50 వేల ఆర్థిక సాయం అందజేయడం జరిగిందన్నారు. అధైర్య పడవద్దని పిల్లలను,ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ బ్యాచ్ పదో తరగతి స్నేహితులు తాడెం కనకయ్య, పొట్ట స్వామి, శ్రీరామ్, సత్యనారాయణ, యువనేస్ రాజు, శ్రీలత, రాజేశ్వరి, జ్యోతి, భార్గవి, సత్యలక్ష్మి, భవాని తదితరులు పాల్గొన్నారు.

వరి కొయ్యలు కాల్చవద్దని రైతులకు అవగాహన



నవతెలంగాణ-వర్గల్

వరికొయ్యలను కాల్చడం వలన భూసారం దెబ్బతింటుందని మండల వ్యవసాయ అధికారిణి శేషశయన అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి వరికొయ్యలు కల్చవద్దని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరికొయ్యలను కాల్చడం వలన భూమిలో ఉండే సూక్ష్మ ఖనిజాలు దెబ్బతింటాయని అన్నారు. వరికొయ్యలను భూమిలోనే కలియ దున్నడం వలన కుళ్ళిపోయి ఎరువుగా ఉపయోగపడుతుందని తెలిపారు. వరికొయ్యలను పొలంలో కలియదున్నడం వలన నత్రజని, ఫాస్ఫరస్ పంటకు అందుతుందని తెలిపారు. వరికొయ్యలు కలియ దున్నడం వలన డీఏపీ వాడకం సగం వరకు తగ్గించునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సంతోష్, సునీత, రైతులు పాల్గొన్నారు.

సెంచరీలతో జట్టును గెలిపించిన సిద్దిపేట కుర్రోడు



నవతెలంగాణ-సిద్ధిపేట

వరుస సెంచరీలతో సిద్దిపేటకు చెందిన సాయి హర్షిత్ యాదవ్ తమ క్రికెట్ జట్టును విజయతీరాలకు తీసుకు వెళ్తున్నాడు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహిస్తున్న అండర్ 14 క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఉమ్మడి మెదక్ జట్టు, జాన్సన్ గ్రామర్ స్కూల్ జట్ల మధ్య సాన్వి గ్రౌండ్‌లో పోటీ నిర్వహించగా, మొదట బ్యాటింగ్ చేసిన మెదక్ జట్టులో సాయి హర్షిత్ యాదవ్ సెంచరీతో 141 బంతులలో 106 పరుగులతో నాట్ అవుట్ గా నిలిచి, జట్టు 209 పరుగులు చేయడానికి కృషి చేశారు. తర్వాత బ్యాటింగ్ చేసిన జాన్సన్ స్కూల్ 30 ఓవర్లలో 102 పరుగులకు ఆల్ అవుట్ అయింది. 107 పరుగులతో మెదక్ జట్టు ఘన విజయం సాధించడంలో, వరసగా రెండు సెంచరీలు చేసిన సాయి హర్షిత్ యాదవ్‌ను సిద్దిపేట క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీ మల్లికార్జున్ ప్రత్యేకంగా అభినందించారు. కోచ్‌లు మధు, విజయ్, బాబు, కిషోర్, జాని బాయి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ప్రాథమిక స్థాయిలోనే గుర్తిస్తే ప్రమాదం తప్పుతుంది



నవతెలంగాణ-కొండపాక

పుట్టుకతో గుండెకు సంబంధించిన వ్యాధితో ఎంతోమంది పిల్లలు మృత్యు వాత పడుతున్నారని ప్రాథమిక స్థాయి లోనే వ్యాధిని గుర్తిస్తే ప్రమాదం తప్పించవచ్చని సత్యసాయి చైల్డ్ హార్ట్ కేర్ సెంటర్ చైర్మెన్ సి. శ్రీనివాస్ అన్నారు. కొండపాక గ్రామంలో ఐదు ఏండ్లలోపు పిల్లలకు అధునాతన పరికరాలతో స్క్రీనింగ్ చేసే కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వందమంది పిల్లలకు హెచ్‌డి స్టెత్‌తో పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు భావి తరానికి ఆరోగ్యంవంతమైన పిల్లలను అందించడానికి సంజీవని ఆసు పత్రి కృషి చేస్తుందన్నారు. గుండెకు సంబంధించిన వ్యాధిని ముందుగా గుర్తిస్తే ప్రమాదాలు తప్పుతాయన్నారు. సత్య సాయి ఆసుపత్రి ప్రతినిధులు జగన్నాథ శర్మ, గణేష్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల దాహం తీర్చడానికే వాటర్ ప్యూరిఫైయర్



నవతెలంగాణ-రాయపోల్

విద్యార్థుల దాహం తీర్చడానికి పాఠశాలకు సాయి అక్షయ పుణ్య అసోసి యేషన్ ఆధ్వర్యంలో వాటర్ ప్యూరిఫైయర్ అందజేశారని బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు అంజిరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని ఆ పాఠశాలలో విద్యార్థులకు ఆ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాటర్ ప్యూరిఫైయర్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛమైన త్రాగునీరు అందించడానికి వారి వంతు సహకారంగా పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేయడం జరిగిం దన్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఆరోగ్యానికి సహకరిస్తున్న దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలియజే స్తున్నామని పాఠశాల ఉపాధ్యాయ బృందం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వినయ్, సాయి, మనీష్, నర్సింలు గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు నవీన్ కుమార్, నరేందర్, నర్సింలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగం



నవతెలంగాణ-రాయపోల్

నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు అనుమాండ్ల రాజిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయని చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన అరికల పెంటయ్య రూ.33 వేలు, వడ్డేపల్లి గ్రామానికి చెందిన జయమ్మ రూ.43,500 సీఎం సహాయనిది చెక్కులు అందజేశామన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు గురు ప్రసాద్, మైనార్టీ నాయకులు రఫీ,పుట్ట నవీన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అమిత్ షా వ్యాఖ్యల పట్ల ఖండన

నవతెలంగాణ-నంగునూరు

కేంద్ర హెూంమంత్రి, సహకార మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, ఎంఎస్పీ మండలాధ్యక్షుడు దేవులపల్లి బాలరాజు తెలిపారు. ప్రజాస్వామిక ప్రభుత్వాలే తప్ప మరొకటి కాదని గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. అమిత్ షా వ్యాఖ్యలు దళిత బహుజన వర్గాలను అవమానించినట్లే అవుతుందని తెలిపారు. అంబేద్కర్ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంఎస్పీ మండలాధికారి ప్రతినిధి దేవులపల్లి శంకర్, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి పల్నాటి రాజు, ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు దేవులపల్లి హరిబాబు,గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పాపి గారి నరేష్ పాల్గొన్నారు.

పేదలకు ఇండ్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-మిరుదొడ్డి

భూంపల్లి మండలంలోని అక్బర్ పేట మండల కేంద్రములో ఇల్లు లేని వారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇల్లు లేదని దరఖాస్తు చేసుకోవాలని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ అన్నారు. దరఖాస్తు చేసుకోన్నా వారి ఇంటి వద్దకు వెళ్లి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్బర్ పేట భూంపల్లి మండలంలోని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష నాయకుల మాటలు విని లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ వంశీ కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు బాల్తే వెంకటేశం, కూతురి చందు, తిప్పనబోయిన విజయ, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- గజ్వేల్

పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నట్లు కాంగ్రెస్ గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ అన్నారు. గురువారం ఇందిరమ్మ కమిటీల ఇంటింటి సర్వేలో భాగంగా పాల్గొని ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ఏడో వార్డు సంగుపల్లి గ్రామంలో ఇందిరమ్మ కమిటీలు నిర్వహించిన సర్వేలో పేదలు చాలామందికి ఇండ్లు లేవని వారందరికీ చెందే విధంగా చూస్తామన్నారు. మున్సిపల్ పరిధిలోని మొత్తం 20 వార్డులో ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇల్లు లేని పేదలను గుర్తించి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి దృష్టికి తీసుకుపోయి వారికి ఇల్లు నిర్మాణానికి కావలసిన నిధులను ప్రభుత్వం నుంచి అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీల సభ్యులు అవినాష్, లక్ష్మణ్, అరుణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చేర్యాలలో 29న మున్సిఫ్ కోర్టు ప్రారంభం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల కేంద్రంలో ఈ నెల 29 న మున్సిఫ్ కోర్టు ప్రారంభం కానున్నట్లు జిల్లా న్యాయమూర్తి సాయి రమాదేవి తెలిపారు. మండల కేంద్రంలోని పాత ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేయబోయే కోర్టు ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏర్పాటు చేయబోయే కోర్టును ప్రారంబించడానికి ముందస్తు ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి ఆమె క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ హైవే నుంచి భవనంలోనికి వచ్చే మార్గంలో వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, బయట ఎలాంటి గుంతలూ కనబడకుండా పుడ్చాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కోర్టు ఆవరణలో ప్లాంటేషన్ చేయాలని సూచించారు. బయట మెట్లవద్ద చుట్టూ రిలింగ్, లోపల ఫర్నీచర్ వసతి, మైక్ ఆరెంజ్ మెంట్లు, ఫ్లవర్ డెకరేషన్, ఎమైన చిన్న చిన్న మైనర్ రిపేర్లు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. కోర్టు పలువురు హైకోర్టు ప్రముఖులతో ప్రారంభం ఉండడం వల్ల భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్ కు సూచించారు. మున్సిపల్, రెవెన్యూ, పోలిస్, బార్ కౌన్సిల్ సభ్యులందరు సమన్వయంతో ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట ఆర్డిఓ సదానందం, డిఎల్పిఓ మల్లిఖార్జున్, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, ఎంపీడీఓ మహమ్మద్ అలీ, పోలిస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చేంజ్ మేకర్స్ సదస్సులో మున్సిపల్ కమిషనర్

- 4 అవార్డులు పొందిన సిద్దిపేట మున్సిపాలిటీ



నవతెలంగాణ-సిద్ధిపేట

ఎస్బీఎం 2.0లో భాగంగా 19న న్యూఢిల్లీలో సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ వారు మినిస్టర్ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ వారి సహకారంతో చేంజ్ మేకర్స్ కాంక్లేవ్ సదస్సుకు సిద్ధిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ పాల్గొన్నారు. 24 రాష్ట్రాల నుంచి 100 మంది అధికారులకు ఆహ్వానం రాగా అందులో సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ కి ప్యానల్ డిస్కర్షన్ మెంబర్‌గా ఆహ్వానం అందింది. జాతీయ స్థాయి మార్పు తయారీదారుల సదస్సులో పాల్గొన్న కమిషనర్‌ని ప్యానల్ వారు పలు ప్రశ్నలు అడగడం జరిగింది. వారు అడిగిన ప్రశ్నలకు సిద్దిపేట పట్టణంలో చెత్త సేకరణ 100 శాతం మున్సిపల్ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారని, చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేయు విధానాన్ని అవగాహన కల్పించామని, చెత్తను వేరు చేయు విధానం వివరించామని కమిషనర్ తెలిపారు. స్వచ్ఛ బడి ద్వారా 42 వేల మందికి శిక్షణ తరగతులు నిర్వహించి, అవగాహన కల్పించడం జరిగిందని, ఇంట్లో వెలువబడేటటు వంటి తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని, ఎరువు తయారు చేసుకొనేల ప్రోత్సహించడం జరిగిందన్నారు. పట్టణంలో 3500 హెూమ్ కంపోస్టింగ్ యూనిట్స్ ఉన్నాయన్నారు. సిద్దిపేట పట్టణ ప్రజాప్రతినిధులు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజల సహకారంతో స్వచ్ఛ సిద్దిపేట దిశగా అడుగులు వేయగలిగామన్నారు. ఈ సందర్భంగా పట్టణానికి నాలుగు అవార్డులు లభించాయి. చేంజ్ మేకర్-2022లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను ది చేంజ్ మేకర్ కంక్లేవ్ అవార్డును కమిషనర్ అశ్రిత్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ వనితలు న్యూఢిల్లీలో అవార్డును అందుకున్నారు.

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ వలీ అహ్మద్, తప్పెట్ల యాదగిరి



నవతెలంగాణ-సిద్ధిపేట

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఆరో విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ వలీ అహ్మద్, తప్పెట్ల యాదగిరి ఉద్యోగులను, విద్యావేత్తలను కోరారు. గురువారంతెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఆరో విద్యా వైజ్ఞానిక మహాసభల గోడపత్రికను సిద్ధిపేట జిల్లా విద్యాధికారి ఈ శ్రీనివాస్ రెడ్డి టీఎస్ యూటీఎఫ్ జిల్లా నాయకులతో కలిసి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్ర ఆరవ విద్య వైజ్ఞానిక మహాసభలు నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 28, 29, 30 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావుల ఆధ్వర్యంలో లోతైన చర్చ జరుగుతుందన్నారు. రాబోయే కాలానికి ప్రభుత్వ విద్యా రంగం మరియు ఉపాధ్యాయుల అభ్యున్నతి కొరకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే జంగయ్య, చావ రవి లు హాజరవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిర్ర యాదగిరి, ఎం కృష్ణ, జి వెంకట కిరణ్, జి ప్రవీణ్ కుమార్, చేర్యాల రాంచంద్రం, కృష్ణంరాజు, యాదయ్య, మమత తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి



నవతెలంగాణ-సిద్ధిపేట

రాజ్యసభ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానించిన కేంద్రమంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని, లేనిపక్షంలో ఆయన వెంటనే రాజీనామా చేయాలని డీసీసీ జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి, సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ డిమాండ్ చేశారు. సిద్దిపేటలోని పాత బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అమిత్ షా చిత్రపటంను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రాసిన మహెూన్నతమైన వ్యక్తి అంబేద్కర్ పై వగ్యంగా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. బీజేపీది మొదటి నుంచి దళితుల పట్ల వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని, వాళ్ళ చిత్తశుద్ధి ఇప్పటికైనా బయటపడిందని, దళితులు ప్రజలందరూ గమనిస్తు న్నారన్నారు. నాయకులు బొమ్మల యాదగిరి, సాకి ఆనంద్, ముత్యాల బుచ్చిరెడ్డి, పయ్యావుల ఏల్లం, రియాజ్, కలిముద్దీన్, ముద్దం లక్ష్మి పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ నిరసన

పార్లమెంటు సాక్షిగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన దానికి నిరసనగా ఎస్సీ ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ సిద్దిపేట కమిటీ ఆధ్వర్యంలో కోర్టు నుంచి అంబేద్కర్ కమాన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కర్రోళ్ళ రవిబాబు మాట్లాడుతూ అంబేద్కర్‌ని అవమా నించడం అంటే ఈ దేశ అట్టడుగు వర్గాల ప్రజలందరినీ అవమానించినట్టేనని, అందుకు వెంటనే అమిత్‌షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులు పాల్గొన్నారు.

అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి
- అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ-సిద్ధిపేట అర్బన్

పార్లమెంట్‌లో హెూం మంత్రి అమిత్ షా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యల నిరసిస్తూ సిద్దిపేట పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ పార్లమెంటులో అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు రాజ్యాంగంపై దాడి చేయడమేనని రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడమేనని అన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీ అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు సామాజిక శక్తులు పెద్ద ఎత్తున ప్రతిఘటన చేస్తున్న నేపథ్యంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వారి మతోన్మాద నిజస్వరూపాన్ని బయటపెడుతున్నాయని విమర్శించారు. అంబేద్కర్ పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం కేవలం అంబేద్కర్ పైనే కాదు సామాజిక శక్తుల పైన ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న ప్రజల పైన దాడి చేయడమేనని అన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవులు అనుభవిస్తున్న అమిత్ షా దానికి విరుద్ధంగా మాట్లాడడం రాజ్యాంగానికి వ్యతిరేకమేనని ఇలాంటి వ్యాఖ్యలు చేసిన హెూం మంత్రి అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుండి భర్త రఫ్ చేసి పార్లమెంటు సభ్యత్వం ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని దేశ ప్రజలకు పార్లమెంట్ సాక్షిగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, బండ కింది అరుణ్ కుమార్, జాలిగాపు శిరీష, దాసరి ప్రశాంత్, సీపీఐ(ఎం) నాయకులు కొండం సంజీవ్, రాజమణి, వంగ రవీందర్ రెడ్డి, మండల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్
- ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలల సందర్శన యాత్ర



నవతెలంగాణ-సిద్ధిపేట

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ స్కూల్లో చదివే విద్యార్థులకు మిడే మీల్స్ చార్జీలు పెంచి నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ కార్యదర్శి బత్తుల అభిషేక్ భాను తో కూడిన 9 మంది నాయకులు ప్రభుత్వ పాఠశాలల, విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడం కోసం పాఠశాలల యాత్ర పేరుతో పాదయాత్రను చేపట్టారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా వారికి సంఘీభావం తెలిపి ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు పాదయాత్ర రూపంలో వెళితే అనేక సమస్యలు వారిదృష్టికి వచ్చాయని అన్నారు. అనేక మంది హాస్టల్ విద్యార్థులు మా హాస్టల్లో ఇంకా రెండేళ్ల కాస్మోటిక్ చార్జీలు రాలేదని, ఇతర సమస్యలను ఎస్ఎఫ్ఐ నాయకులు దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. అక్కడే ఉన్న ఎంఈఓ దృష్టికి విద్యార్థుల సమస్యలను తీసుకువెళ్లినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం చేయకుంటే విద్యార్థులతో కలిసి ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడించడానికి వెనుకాడమని హెచ్చరించినట్లు తెలిపారు. తమ నాయకుల పాదయాత్రలో తెలుసుకున్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట పట్టణ కార్యదర్శి బత్తుల అభిషేక్ భాను, నాయకులు అజయ్, ప్రవీణ్, చింటూ, విష్ణు, తేజ, వెంకట్ సాయి, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులతో ప్రతిపక్షం గొంతునొక్కాలని చూస్తున్న ప్రభుత్వం

- గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

అక్రమ కేసులతో ప్రతిపక్ష నేతల ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసి ప్రశ్నించే గొంతులని నొక్కేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మక ఈవెంట్ అయిన ఫార్ములా ఈ రేస్ ఈవెంట్ను హైదరాబాద్లో నిర్వహించి హైదరాబాద్ నగరానికి ప్రపంచ ఖ్యాతిని, ఆ సందర్భంగా పెట్టుబడులను ఆకర్షించే విధంగా అప్పటి ప్రభుత్వం పక్షాన మున్సిపల్ మంత్రిగా కేటీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబడుతూ, ఆ విషయంలో కోడిగుడ్డు మీద ఈకెలు పీకిన చందంగా అవినీతి జరిగిందని ప్రభుత్వం ఇప్పుడు కేటీఆర్ మీద కేసులు పెట్టి అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. అనుక్షణం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ వారి తప్పులను ఎత్తి చూపుతున్నందుకే ప్రభుత్వం కక్షపూరతంగా అక్రమ కేసులను పెట్టి వేధించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఈ ప్రభుత్వ వైఫల్యాలను, తప్పులను ఎలుగెత్తి ప్రశ్నిస్తూనే ఉంటామని ప్రజల పక్షాన పోరాటాన్ని ఆపేది లేదని హెచ్చరించారు.

గంజాయి, ఇతర మత్తుపదార్థాలపై పటిష్టమైన నిఘా

- తొగుట సీఐ ఎస్కే లతీఫ్



నవతెలంగాణ-తొగుట

గంజాయి ఇతర మత్తుపదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామని తొగుట సీఐ ఎస్కే లతీఫ్ అన్నారు. గురువారం మండలంలోని తుక్కాపూర్ పరిధిలోని కేఎస్ఆర్ కంపెనీలో డ్రగ్ కిట్స్ తో గ్రామంలో ఉన్న కిరాణా షాపులో కెఎస్ఆర్ కంపెనీ పరిసర ప్రాంతాలలో ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో వివిధ రాష్ట్రాల కార్మికులను గంజాయి ఇతర మత్తు పదార్థాల నివారణ గురించి నార్కటిక్స్ డాగ్స్‌తో అనుమాన స్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ గంజాయి ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు పిల్లలను ఒక కంటితో కనిపెట్టా లన్నారు. మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా, అక్రమంగా రవాణా చేసిన, పాన్ షాపుల లో, ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇత ర మత్తు పదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తొగుట పోలీసులకు సమాచారం అందించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో తొగుట ఎస్ఐ రవికాంత్ రావు, మరియు తొగుట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ పై అమిత్ షా వాక్యాలు వెనక్కి తీసుకోవాలి

నవతెలంగాణ-నంగునూరు

పార్లమెంటు సాక్షిగా కేంద్ర మంత్రి అమిత్‌షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం అతని మనువాద భావజాలానికి నిదర్శనమని మాల మహానాడు ప్రతినిధులు వెల్లడించారు. గురువారం నంగునూరు మండల కేంద్రంలో కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది అణగారిన వర్గాలకు స్వేచ్ఛ స్వాతంత్రాన్ని అందించినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదర్శప్రాయుడు కొనియాడారు.కచ్చితంగా మాకు దేవుడేనని, బీజేపీ ప్రభుత్వం అమిత్ షాను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. భారత సమాజానికి క్షమాపణలు చెప్పేవరకు వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల అధ్యక్షుడు దాసరి రమేశ్, సోషల్ మీడియా అధ్యక్షుడు రాగుల కృష్ణ, పులి రవి, నీల రాకేశ్, సాయి శ్యామ్, దాసరి కిషన్, రాగుల ఎల్లదాసు, బడే నరేశ్, రాగుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని రాజ్యసభలో అవమానిస్తూ, వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి దేవులపల్లి రాజేందర్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్ నామ జపం ఇప్పుడు ఫ్యాషన్ అయిపోయిందని తెలియజేశారు. అన్నిసార్లు దేవుడు పేరును స్మరిస్తే 7 జన్మల పాటు స్వర్గ ప్రాప్తి పొందేవారే అని హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటులో చెప్పిండని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను నమ్మేవాళ్లమని, అంబేద్కర్ వారసులం ఎప్పటికీ అంబేద్కర్ ను స్మరించుకుంటూనే ఉంటామని కొనియాడారు. అమిత్ షా బేషరతుగా పార్లమెంటులో బహిరంగంగా క్షమాపణ చెప్పాల్సిందేనని, మంత్రి పదవికి రాజీనామా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ సీనియర్ నాయకులు దేవులపల్లి కనకయ్య, మండల అధికార ప్రతినిధి దేవులపల్లి కృష్ణ, దేవులపల్లి బొక్కల లక్ష్మణ్, దేవులపల్లి ప్రసాద్, దేవులపల్లి రాంబాబు, దేవులపల్లి రాజు, దేవులపల్లి కనకరాజు, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ : బీఆర్ అంబేద్కర్ గురుంచి పార్లమెంట్ లో చులకనగా మాట్లాడిన హెూం మంత్రి అమిత్‌షా వెంటనే క్షమాపణ చెప్పాలని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ బొగ్గుల చందు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ దేశంలో సమసమాజం ఏర్పాటుకు అంబేద్కర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. అంబేద్కర్ దేశం గర్విం చదగ్గ మహెూన్నత వ్యక్తి. కేంద్ర హెూం మంత్రి అమితాషా తన తప్పు తెలుసుకొని క్షమాపణలు చెప్పాలని కోరారు.

మాల మహానాడు జాతీయ కార్యదర్శి భారతదేశంలోనే అత్యున్నత పదవిలో ఉన్న కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షాపై చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జాతీయ కార్యదర్శి తుమ్మ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని కించపరుస్తూ పార్లమెంట్ లో మాట్లాడిన మాటలు చాలా బాధాకరమన్నారు. భారత దేశంలో ఉన్న ప్రతి పౌరుడు స్వేచ్ఛ వాయువులు పీలుస్తూ, ప్రతి పౌరునికి సమాన హక్కులు కలిపించి, భారతదేశానికి భారత రాజ్యాంగమే అంతిమ నిర్ణయం అని చాటి చెప్పినట్లు గుర్తు చేశారు. బాబాసాహెబ్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

తొగుట : దేశానికి అమిత్ షా క్షమాపణ చెప్పాల్సిందే అని అంబేద్కర్ సమతా యూత్ అధ్యక్షుడు కల్లెపు భనుచందర్ డిమాండ్ చేశారు. గురువారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపిన సమాచారం ప్రకారం బాబాసాహెబ్ అంబేద్కర్ పైన అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. అంబేద్కర్ నామ జపం చేయడం వ్యర్థం అని దానికి బదులుగా దైవనామ స్మరణ చేస్తే స్వర్గం ప్రాప్తిస్తుందని, తన వ్యాఖ్యల ద్వారా అంబేద్కర్‌ను విలువలేనివాడిగా చూపే ప్రయత్నం చేయడం సరి కాదన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ కి అంబేద్కర్ పట్ల ఉన్న ద్వేషానికి అద్దం పడుతుందన్నారు. అమిత్ షా వెంటనే తన వ్యాఖ్యల ను వెనకకు తీసుకుని క్షమాపణలు చెప్పాలని కోరారు. ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలని సూచించారు. నూటికి ఎనభై ఐదు శాతం పేదలకు బాబాసాహెబ్ అంబేద్కర్ యే దేవుడని, అంబేద్కర్ ను అగౌరవపరిచేందుకు ఎవరు ప్రయత్నించిన సహించేది లేదని హెచ్చరించారు.

దౌల్తాబాద్: డా.బీ.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని మాలమానాడు దౌల్తాబాద్ మండల అధ్యక్షులు బొల్లం రాజేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఉన్నతమైన పదవుల్లో ఉండి అంబేద్కర్ ను అవమానించడం సరికాదన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ ను అవమానించే హక్కు నీకు లేదని, అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఆ మహానుభావుడు పెట్టిన భిక్షాను మర్చిపోయి నోటికొచ్చినట్లు మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు. డా.బీ.ఆర్ అంబేద్కర్ ను కించపరిచి మాట్లాడినందుకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

దుబ్బాక: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యల్ని వెంటనే వెనక్కి తీసుకొని ఆయన పదవికి రాజీనామా చేయాలని ధర్మ సమాజ్ పార్టీ, ఎమ్మార్పీఎస్, మాదిగ జాగృతి సంఘం నేతలు డిమాండ్ చేశారు. ధర్మ సమాజ్ పార్టీ, ఎమ్మార్పీఎస్ ,మాదిగ జాగృతి సంఘాల ఆధ్వర్యంలో గురువారం దుబ్బాకలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోళ్ళ రవిబాబు ,సిద్దిపేట జిల్లా ర్యాగట్ల చందు, ప్రభాకర్, చిన్న, రాకేష్, మాదిగ జాగృతి సంఘం జిల్లా నాయకులు రాజన్ మహారాజ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఇస్తారిగల్ల స్వామి, చరణ్ తేజ,బాబురావు పాల్గొన్నారు.

జగదేవపూర్: అంబెడ్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రిని భర్తరఫ్ చేయాలని మండల యువ నాయకులు మచ్చ గణేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి ముందు నీ చరిత్ర తెలుసుకోవాలన్నారు. ఆయన పేరు చెప్పుకొని బ్రతికే నువ్వు ఆయన పై వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు అని అన్నారు. ఇవ్వాళ్ళ నువ్వు అనులభవించే పదవి ఆయన పెట్టిన భిక్ష కాదా అని ప్రశ్నించారు. ఇవ్వాళ భారత రాజ్యాంగం లేకుంటే దళిత బహుజనుల బతుకు ఎక్కడ ఉండేవి ఆలోచించి చూడు అని అన్నారు. వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పి అంబెడ్కర్ కాళ్ళు మొక్కలని డిమాండ్ చేశారు.